
ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 30.0
కనిష్ఠం 22.0
ANDHRAJYOTHY

నల్లగొండ
5
గురువారం 24 జూలై 2025

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	573.00 (264.1010)	1,21,967	5174
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.00 (3.92)	1799.06	641.11
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	154.460 (19.6320)	500	400

చికెన్ ధరలు	లైవ్ : రూ.144	డ్రెస్ : రూ.220	స్కిన్‌లెస్ : రూ.240

సాధికారత సాధిస్తున్న మహిళలు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఉచిత ప్రయాణం చేస్తూ సాధికారత సాధిస్తున్నారని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 'ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం'లో భాగంగా 200 కోట్ల మంది ప్రయాణించడాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా బుధవారం సంబురాలు నిర్వహించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. తాను ఢిల్లీలో విద్యార్థిగా ఉన్న సమయంలో ఢిల్లీ మెట్రో రైలు ప్రయాణ సౌకర్యం వల్లే డిగ్రీని పూర్తి చేయగలిగానని తెలిపారు. ఎంతో మంది మహిళలు చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల నిర్వహణకు ఉచిత ప్రయాణం ఎంతగానో మేలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ రీజనల్ మేనేజర్ కె.జానిరెడ్డి, డీఆర్ఎం సుచరిత, నల్లగొండ డిపో మేనేజర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు ఇసుక సరఫరా

జనగామ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నల్లగొండ జిల్లా నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇచ్చేందుకు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం తీర్మానించినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నా రు.

గురుకులాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని బీసీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సాగర్ హిల్‌కాలనీలో బీసీ గురుకుల పాఠశాల వద్ద రూ.25లక్షలతో నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు.

హాలియా: అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కలెక్టర్‌ఇలా త్రిపాఠి ఆదేశించారు. హాలియా ఐటీఐలో కొనసాగుతున్న ఏటీసీ పనులను ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డితో కలిసి ఆమె పరిశీలించారు. కార్యక్రమాల్లో సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ, గృహనిర్మాణ సంస్థ పీడీ రాజ్‌కుమార్, డీఈ శైలజ పాల్గొన్నారు.


వల్లభరావు చెరువులో వెలిసిన నిర్మాణాలు

నల్లగొండ నడిబొడ్డులో ఉన్న వల్లభరావు (బతుకమ్మ కుంట) చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురవుతున్నా నీటిపారుదల శాఖ, నల్లగొండ తహసీల్దార్ కార్యాలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. 86 ఎకరాల్లో ఉన్న వల్లభరావు చెరువు ఆక్రమణలతో కుంచించుకుపోతోంది. కొంతమంది ఆక్రమణదారులు చెరువు భూముల హద్దులను తొలగించి ప్రహరీ కట్టడమే కాకుండా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి ఆక్రమించుకున్నారు.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

దోబూచులాట

- నీటిపారుదల శాఖ మాయ.. రెవెన్యూ డ్రామా
- వల్లభరావు చెరువు ఆక్రమణల కూల్చివేతలో దాగుడుమూతలు
- రెవెన్యూ, పోలీస్‌లకు లేఖ రాసి చేతులు దులుపుకున్న నీటి పారుదలశాఖ
- తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు
- నల్లగొండ నడిబొడ్డులో కోట్ల రూపాయలు విలువైన చెరువు శిఖం హాంఫట్

బతుకమ్మ కుంట ఆక్రమణలపై 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనాలతో నీటి పారుదల శాఖ అధికారులు కొన్ని రోజుల క్రితం సర్వే నిర్వహించారు. ఆక్రమణ జరిగిందని, ఆ నిర్మాణం తొలగించాలని నల్లగొండ తహసీల్దార్‌తోపాటు టూటౌన్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడంతోపాటు లేఖలు రాశారు. నల్లగొండ ఆర్డీవో సైతం ఈ ఆక్రమణల గురించి లేఖ ఇచ్చారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పెడచెవిన పెట్టడంతోపాటు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంతలో నల్లగొండ మండల రెవెన్యూ అధికారి ఒకరు బదిలీపై వెళ్లడంతో మరొకరు కొత్తగా ఆయన స్థానంలో వచ్చారు. గతంలో ఓ సర్వేయర్ ఎలాంటి సర్వేను నిర్వహించకుండానే ఆక్రమణలు లేవంటూ ఉన్నతాధికారులు తప్పుడు రిపోర్టు ఇచ్చిన విషయం నీటిపారుదల శాఖ అధికారులు గ్రహించి చెరువు శిఖం ఆక్రమణలకు గురైందని స్పష్టం చేస్తూ నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించారు. అయితే ఆక్రమణలు తొలగించే విషయంలో నీటిపారుదల శాఖ అధికారులు లేఖలు రాసి చేతులు దులుపుకోగా రెవెన్యూ అధికారులు అసలు స్పందించకుండా ఉండటం గమనార్హం. రూ.కోట్ల విలువైన చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురవుతుంటే ఉన్నతాధికారులు ఏమి చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఆక్రమణల కూల్చివేతలో నాన్చుడు ధోరణి

ఆక్రమణదారులు కొంతకాలంపాటు సద్దుమణిగినట్లు ఉండి మళ్లీ కొన్ని రోజులుగా చెరువు శిఖాన్ని ఆక్రమించే దిశగా అడుగులు వేస్తూ తమకు తోచిన విధంగా ఎలాంటి కాగితాలు లేకున్నా కొత్తగా కాగితాలు సృష్టించి ప్రహరీలు నిర్మించడం పలు ఆరోపణలకు తావిస్తోంది. ఈ చెరువు శిఖంలో నీటి పారుదల శాఖ అధికారులు గతంలో హద్దులు కూడా నిర్ణయించి దిమ్మెలను కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ దిమ్మెలు నామరూపాలు లేకుండాపోయాయి. దీంతో ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రహరీలు నిర్మిస్తూ చెరువు శిఖాన్ని కబ్జా చేయడం గమనార్హం. ప్రస్తుతం మళ్లీ కొంతమంది ఆక్రమణదారులు చెరువు శిఖంలో హద్దులు నిర్ణయించినా, దాన్ని దాటుకుని వచ్చి ఏకంగా ప్రహరీలు నిర్మించడమే కాకుండా అందులో మట్టి నింపి సొంతం చేసుకునే ప్రయత్నాల్లో నిమగ్నం కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది.


చెరువులపై పట్టు కోల్పోవడమే..

నీటి పారుదల శాఖ అధికారులు చెరువులపై పట్టు కోల్పోవడమే కాకుండా రూ.కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకునే దాఖలాలు లేవు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు వల్లభరావు చెరువు ఆక్రమణకు గురవుతున్నా, నిద్రావస్థలో ఉండటం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గతంలో వల్లభరావు చెరువును నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించడంతో పాటు వల్లభరావు చెరువులో ఆక్రమణలు వాస్తవమేనని సైతం పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అప్పటి నీటిపారుదల శాఖ ఏఈఈ, రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు చెరువును సందర్శించి ఆక్రమణలు పెద్దఎత్తున జరిగాయని ఎఫ్‌టీఎల్‌తోపాటు బఫర్‌జోన్‌లో ప్రీకాస్టు సరిహద్దు గోడలను ఆక్రమముగా..

- మిగతా 8వ పేజీలో...

పిల్లల చెంతకే పుస్తకాలు


- పాఠశాలల్లో స్నేహపూర్వక గ్రంథాలయాలు
- అందుబాటులో నాణ్యమైన బాలసాహిత్యం
- ప్రతీరోజు గ్రంథాలయానికి ప్రత్యేక పీరియడ్



విద్యార్థుల్లో విజ్ఞానం పెంచడంతో వారిలో సృజనాత్మకతను వెలికితీసేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయి. పాఠ్య పుస్తకాలతోపాటు సాహిత్య, ఇతిహాస, పురాణగాథలు వంటి వాటిని చదివితే వారిలో నైతిక విలువలతోపాటు సామాజిక స్పృహ అలవడుతుంది. అందుకే ప్రభుత్వం పిల్లల చెంతకే పుస్తకాలు తీసుకొచ్చే ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం గ్రంథాలయాలకు ప్రత్యేక పీరియడ్‌ను కేటాయించనుంది.

- (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

ప్రభుత్వ పాఠశాలల్లో స్నేహపూర్వక గ్రంథాలయాలను ఏర్పాటు చేసి వారిలో పుస్తక పఠన సామర్థ్యం పెంచడం, వారి జ్ఞాన తృష్ణను పెంచడం కోసం ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఇందుకు సంబంధించి పాఠశాలల్లో గ్రంథాలయానికి ఒక పీరియడ్‌తోపాటు, భాషా భివృద్ధి వాతావరణాన్ని కల్పించడంతోపాటు బాలల గ్రంథాలయ నిర్వహణ సమితిని ఏర్పాటుచేశారు. పిల్లలతోపాటు కుటుంబ సభ్యుల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం జిల్లాకేంద్రంలో జిల్లాస్థాయిలో ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన అధికారులు ఈ నెల 24, 25 తేదీల్లో కాంప్లెక్స్ స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. విస్తరిస్తున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ఏదైనా ఒక విషయాన్ని నేర్చుకోవడానికి పుస్తక పఠనం ముఖ్యం. దాన్ని అలవాటుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. విషయ పరిజ్ఞానం పెంపొందించడం కోసం జిల్లావ్యాప్తంగా ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రతి రోజు గ్రంథాలయ పీరియడ్‌ను నిర్వహించనున్నారు. విరామ సమయంతోపాటు ప్రత్యేకంగా పుస్తక పఠనం చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. పుస్తక పఠనం వల్ల విద్యార్థుల భాషా విషయాలతోపాటు భాషేతర విషయాల్లో కూడా ప్రగతిని కూడా సాధించగల్గుతారని పేర్కొంటుంది. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో గ్రంథాలయం బలోపేతానికి ప్రభుత్వం పూనుకుంది.



జిల్లాలో 1100 పాఠశాలలకు పుస్తకాలు అందజేత

ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లాలోని 1,100 పాఠశాలలకు లైబ్రరీలకోసం ప్రత్యేక పుస్తకాలను అందజేశారు. ఒక్కో పాఠశాలకు 115 పుస్తకాలను పంపిణీచేశారు. ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ముద్రించిన ఈ పుస్తకాల్లో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఎక్కువగా కథల పుస్తకాలు ఉన్నాయి. ప్రతీ కథ 11 పేజీల వరకు ఉంటుంది. పిల్లల్లో మౌలిక భాష, గణిత సామర్థ్యాలను పెంచడానికి ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరం నుంచి ఫంక్షనల్ న్యూమరసీ లెర్నింగ్ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని రూపొందించి నడిపిస్తున్నారు. దీంతోపాటు పఠన సామర్థ్యాన్ని పెంచడానికి గ్రంథాలయ పఠనం పెంపొందించడానికి కూడా ప్రత్యేక పీరియడ్‌ను కూడా కేటాయించారు. పఠన కార్యక్రమాన్ని ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో అంతర్భాగం చేశారు. పాఠశాల విద్యాశాఖ గ్రంథాలయం బలోపేతం చేయడంకోసం ప్రణాళికలు రూపొందించింది. ప్రతీ పాఠశాలలోని గ్రంథాలయాలను బలోపేతంగా నిర్వహించడానికి అవసరమైన అవగాహన కల్పించడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మార్గదర్శకాలను పంపించారు. బాలల గ్రంథాలయ నిర్వహణ కోసం సమితిని ఏర్పాటు చేశారు. గ్రంథాలయ విధి నిర్వహణతోపాటు గ్రంథాలయం ఉపాధ్యాయులకు సహాయ సహకారాలు అందిస్తూ గ్రంథాలయాలను పిల్లలకు చేరువచేసే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'


ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, సబ్ కలెక్టర్

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు తెలియజేసి 15 రోజుల్లో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, తహసీల్దార్ సురేష్ కుమార్, టూటౌన్ సీఐ మోతీరాం, వివిధ శాఖల అధికారులు శ్రీనివాసచారి, బాలాజీ, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ స్పాట్‌లను మరింత తగ్గించాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్


నార్కట్‌పల్లిలో బ్లాక్ స్పాట్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ

నార్కట్‌పల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వీలైనంత వరకు బ్లాక్ స్పాట్‌లను సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ తగ్గించేందుకు కృషి చేయాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ సూచించారు. నార్కట్‌పల్లిలో పట్టణంలోని రహదారులను ఎన్‌హెచ్‌ఏఐ, రాష్ట్ర రహదారులు, ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 52 బ్లాక్ స్పాట్‌లు ఉండగా దఫాలుగా చేపట్టిన చర్యల వల్ల 46కు తగ్గాయని, వీటిని మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నార్కట్‌పల్లి-అద్దంకి రాష్ట్ర రహదారిపై రోడ్డును ఆక్రమించి హోటల్ నిర్వాహకులు వేసిన నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. ప్రమాద నివారణ చర్యలపై పోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ, ఎస్ఐలు నాగరాజు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి: డీఈవో భిక్షపతి


కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో భిక్షపతి

పెద్దవూర, జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈవో బొల్లారం భిక్షపతి అన్నారు. మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు మెరుగైన విద్యాబోధనతోపాటు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, నిరసనలు



విద్యా సంస్థల బంద్ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు

నల్లగొండరూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నల్లగొండ జిల్లాలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు నల్లగొండ పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడంతో పాటు విద్యాసంస్థల ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలు విద్యార్థి సంఘాల నాయకులు బరిగల వెంకటేష్, ముదిగొండ మురళీకృష్ణ, ఖమ్మంపాటి శంకర్, పోలే పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల సమస్యలకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలని, హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాలయాల్లో మరుగుదొడ్లు, మంచినీరు, ల్యాబ్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అంతేకాక ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్స్, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని నాయకులు కోరారు. బంద్‌లో విద్యార్థి సంఘాల నాయకులు ఆకారపు నరేష్, ఇందూరు సాగర్, కాజపాక సూర్యతేజ, ఎండీ సోయెల్, మహేష్, కిరణ్, అరుణ్, పోలే వెంకట్, లోకేష్, లింగస్వామి, ప్రభాకర్, బీవీ చారి పాల్గొన్నారు.

పౌష్టికాహారం, పరిశుభ్రతతో ఆరోగ్యం

ఆర్‌సీవో బలరాంనాయక్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌సీవోవో బలరాంనాయక్

మిర్యాలగూడ, జూలై 23(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం, పరిశుభ్రతే ఆరోగ్యానికి తొలిమెట్టు అని గిరిజన గురుకులాల ఆర్‌సీవో బలరాంనాయక్ అన్నారు. 'పౌష్టికాహారం, శుభ్రమైన గురుకులం' అనే నినాదంతో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్‌రెడ్డితో కలిసి బుధవారం మిర్యాలగూడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూరగాయలు ఎలా కడగాలి, వ్యక్తిగత పరిశుభ్రత ఎలా పాటించాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. పరిసర ప్రాంతాలు, పాత్రల శుభ్రత, కిచెన్ ఆర్గనైజేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సరిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్వేతారెడ్డి, గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్


మునుగోడులో ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పక్కన ఆర్డీవో శ్రీదేవి

మునుగోడు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఎరువులు, పురుగు మందుల దుకాణదారులు నిబంధనలు పాటించకుంటే చట్టప్రకారం చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. మునుగోడు మండల కేంద్రంలోని వివిధ ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సరుకుల నిల్వలు, విక్రయ బిల్లులు సరిగ్గా ఉన్నాయా అని లెక్కించారు. ఎరువులను ఈ పాస్ విధానంలో విక్రయించని ఓ దుకాణాదారుడిపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీదేవి, ఏడీఏ వేణుగోపాల్, ఇన్‌చార్జి తహసీల్దార్ నరేష్, ఎంఏవో పద్మజ ఉన్నారు.

బంగారం చోరీ కేసులో ముమ్మర దర్యాప్తు

నేపాల్, జార్ఖండ్ వాసులుగా అనుమానిస్తున్న పోలీసులు

సూర్యాపేట క్రైం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని శ్రీసాయిసంతోషి నగల దుకాణంలో జరిగిన చోరీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. దుకాణంతో పాటు అనుమానితులు నివసించిన నివాసం వద్ద సేకరించిన ఆధారాల మేరకు చోరీకి పాల్పడిన వారు నేపాల్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులుగా గురించినట్లు సమాచారం. చోరీకి పాల్పడిన వ్యక్తుల్లో ఇద్దరిపై గతంలో చోరీలకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో కేసులు నమోదై ఉన్నట్లు తెలుస్తోంది. సూర్యాపేట పోలీసులు సంఘటనా స్థలంలో సేకరించిన ఫింగర్ ప్రింట్ల ఆధారంగా చోరీకి పాల్పడిన ప్రధానవ్యక్తిని గుర్తించారు. అయితే అనుమానితులను పట్టుకునేందుకు సూర్యాపేట నుంచి మూడు పోలీస్ బృందాలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయి. ఢిల్లీ, నేపాల్ సరిహద్దు, జార్ఖండ్ ప్రాంతాలకు ఈ బృందాలు వెళ్లి నేరస్థులను పట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. చోరీ చేసిన అనంతరం నేరస్తులు విజయవాడ వైపు వెళ్లి అక్కడి నుంచి రైలులో వారి ప్రాంతాలకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సాంకేతిక పరిజ్ఞానంతో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. అనుమానితులు సూర్యాపేటలో ఉండటానికి ముందు ఖమ్మం జిల్లా కేంద్రంలో కొన్నినెలల పాటు నివసించి అక్కడ రాత్రి సమయంలో గుర్ఖాలుగా పనిచేసినట్లు తెలుస్తోంది. అక్కడి నుంచి సూర్యాపేటకు రెండు నెలల క్రితం వచ్చి గదిని అద్దెకు తీసుకుని నగలదుకాణంలో చోరీ చేసేందుకు రెక్కీ నిర్వహించిన చోరీకి పాల్పడ్డారు.

పోలీసుల అదుపులో అనుమానితులు?

నగల దుకాణంలో చోరీకి పాల్పడిన వ్యక్తులకు సంబంధించిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఖమ్మంలో ప్రైవేట్‌గా పనిచేసే వారిని అదుపులోకి తీసుకుని చోరీకి పాల్పడిన వారి గురించి వివరాలు రాబడుతున్నట్లు తెలుస్తోంది. సెల్‌ఫోన్ కాల్‌డేటా ఆధారంగా ఖమ్మంలో ఉంటున్న నేపాల్ ప్రాంతానికి చెందిన వ్యక్తికి చోరీకి పాల్పడిన వ్యక్తి ఫోన్‌కాల్స్ వెళ్లినట్లు గుర్తించారు. ఆ దిశగా విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనా నగల దుకాణంలో చోరీ కేసును పోలీసులు త్వరలో చేదించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

సంస్థాగత ఎన్నికలకు అధికారుల కసరత్తు



మర్రిగూడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : సంస్థాగత ఎన్నికలకు నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల అధికార యంత్రాంగం సమాయత్తమవుతోంది. మండలంలో 18 సర్పంచుల స్థానాలకు 170 వార్డులు, 30,847 ఓటర్లు ఉన్నారు. అయితే ఈసారి సరంపేటను నూతన ఎంపీటీసీ స్థానంగా ప్రకటించడంతో ఆ సంఖ్య 10కి చేరింది. ఒక జడ్పీటీసీ స్థానం ఉన్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టత రాగానే సామాజికవర్గాల వారీగా రిజర్వేషన్ల ఖరారుకు ప్రభుత్వం సమయాత్తమవుతోంది. ఎన్నికల సంఘం ఆదేశానుసారం జిల్లా పరిషత్ ప్రాదేశిక స్థానాల నిర్ధారణ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అన్నిఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతోపాటు గ్రామపంచాయతీలో వార్డుల వారీగా ఓటర్ల ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు మండల స్థాయి యంత్రాంగం సమయాత్తమవుతోంది. ఇప్పటివరకు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సామాజిక వర్గాల నిష్పత్తి ఆధారంగా మండల యూనిట్‌గా తీసుకొని ఎంపీటీసీల స్థానాలు, సర్పంచి పదవుల రిజర్వేషన్లు ఖరారు చేసి వార్డు సభ్యుల రిజర్వేషన్లను నిర్ధారించి సిద్ధంగా ఉంచుకున్నట్లు సమాచారం. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మండల యూనిట్‌గా ఎంపీటీసీల స్థానాలు, సర్పంచుల రిజర్వేషన్ ఖరారు చేసి నిర్ణయించాలని జిల్లా యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. ముందస్తుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఆ తర్వాత పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. దీని కనుగుణంగా మండల, జిల్లా పరిషత్ నిర్వహణకు అవసరమైన కసరత్తు పూర్తి చేసే పనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. బీసీ రిజర్వేషన్లకు ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం తెలిపితే ఈ సారి నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ సామాజిక వర్గాలకు మండలంలో ప్రాతినిధ్యం భారీగా పెరగనున్నది. గత ఏడాది 2018లో మండల సంస్థల జిల్లా ప్రాదేశిక జరిగిన ఎన్నికల్లో 11ఎంపీటీల స్థానాలు ఉన్నాయి. అందులో ఆరు బీసీలకు, రెండు స్థానాలు ఎస్సీలకు, ఒకటి ఎస్టీలకు, రెండు ఓసీలకు కేటాయించారు. అయితే ప్రభుత్వం నూతంగా గట్టుప్పల్‌ను మండలంగా ఏర్పాటు చేసినందున మర్రిగూడ మండలం నుంచి రెండు ఎంపీటీసీల స్థానాలను గట్టుప్పల్ మండలంలో చేర్చడంతో మర్రిగూడ మండలం తొమ్మిది ఎంపీటీసీ స్థానాలకు తగ్గింది. ఐతే జిల్లా యంత్రాంగం మర్రిగూడ మండలంకు నూతనంగా సరంపేట గ్రామాన్ని ఎంపీటీసీ స్థానంగా ఏర్పాటు చేయడంతో మండలంలో 10 ఎంపీటీసీల స్థానాలకు చేరింది. ఏది ఏమైనా ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జోష్

- గత పంచాయతీ, పరిషత్ ఎన్నికల్లో వారిదే హవా
- 60 శాతం పదవులు పొందిన బీసీలు

(ఆంధ్రజ్యోతి-నిడమనూరు)

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. తొలుత పరిషత్ ఎన్నికలు నిర్వహించడం దాదాపుగా ఖాయమైంది. గ్రామాల్లో రచ్చబండల వద్ద ఎక్కడ చూసినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినెన్స్ తెచ్చేందుకు ప్రయత్నం చేస్తోంది. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలంలో గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తాచాటారు. సగానికి పైగా అంటే సుమారు 60 శాతం పదవులు బీసీలే పొందారు. అనేకచోట్ల జనరల్ స్థానాల్లోనూ పోటీ చేసి గెలిచారు. మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా బీసీలకు ఎనిమిది, ఎస్సీలకు ఆరు, ఎస్టీలకు ఒకటి, జనరల్ అభ్యర్థులకు 14 పంచాయతీలు కేటాయించారు. 16 మంది బీసీలు సర్పంచులుగా నెగ్గారు. అదేవిధంగా మండలంలో 13 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఏడుస్థానాల్లో బీసీలే గెలిచారు. అదే విధంగా ఎంపీపీ పదవి జనరల్ మహిళకు కేటాయించగా బీసీ మహిళ ఎంపీపీ అయ్యారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 22 శాతం కేటాయించగా ఇప్పుడు 42 శాతం కేటాయించనున్నారు. కోటా పెంపుతో స్థానిక సంస్థల్లో ఈసారి బీసీలకు మరింత ప్రాతినిధ్యం పెరుగుతుందని పలువురు భావిసున్నారు. గ్రామాల్లో ఆశావహులు ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు.

కానిస్టేబుల్‌పై అట్రాసిటీ కేసు

నల్లగొండ క్రైం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా చండూరు పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ ఖలీల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఖలీల్ చండూరు పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఖలీల్‌పై అనేక ఆరోపణలు వచ్చాయి. ఇంతకుముందు నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన ఖలీల్ నెల రోజుల క్రితం చండూరుకు బదిలీపై వెళ్లారు. ఖలీల్‌పై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా ఖలీల్‌పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన సస్పెండ్ చేసినట్లు సమాచారం.

పిడుగుపాటుకు ఎద్దు మృతి



విలపిస్తున్న రైతు సత్తయ్య, కుటుంబ సభ్యులు

దేవరకొండ, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం పద్మట్‌పల్లిలో మంగళవారం రాత్రి పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందింది. సాయంత్రం వర్షం వస్తుండడంతో రైతు కాటం సత్తయ్య తన ఎద్దును గుడిసె వద్ద కట్టివేసి ఇంటికి చేరుకున్నాడు.రాత్రి కురిసిన వర్షానికి పిడుగు పడడంతో ఎద్దు మృతి చెందింది. బుధవారం ఉదయం బావి వద్దకు వెళ్లి చూడగా ఎద్దు మృతి చెంది ఉందని, ఎద్దు విలువ రూ.70 వేలు ఉంటుందని,పరిహారం అందజేసి ఆదుకోవాలని సత్తయ్య అధికారులను కోరారు. ఎద్దు మృతితో సత్తయ్యతో పాటు కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

డిండి, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : అనుమతులులేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్‌లను పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. నల్లగొండ జిల్లా డిండి ఎస్ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను చెర్కుపల్లి శివారులో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

యువకుడి అదృశ్యంపై కేసు నమోదు



రాజు

భువనగిరి టౌన్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో యువకుడి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు. పట్టణంలోని తాతానగర్‌కు చెందిన రత్నపురం రాజు(27) ఈ నెల 12న ఇంటి నుంచి మార్కెట్‌కు వెళ్లి తిరిగి రాలేదు. మూడేళ్ల నుంచి మానసిక రుగ్మతతో చికిత్సలు పొందుతున్నాడు. ఈ క్రమంలో ఇంటి నుంచి వెళ్లిన అతను తిరిగి రాకపోవడంతో బంధుమిత్రులు 22 వరకు వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో బుధవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదుచేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ రమేష్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు పోలీస్‌స్టేషన్ 8712662803, ఎస్ఐ 8712576876, ఇన్‌స్పెక్టర్ 8712662471 ఫోన్‌నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చోరీలు



నల్లగొండ జిల్లా కేంద్రంలో కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శరత్ చంద్రపవార్, దొంగల నుంచి రికవరి చేసిన బంగారు, వెండి ఆభరణాలు

నల్లగొండ క్రైం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా రాత్రి సమయాల్లో దొంగతనాలు చేస్తున్న ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం ఎరసానిగూడేనికి చెందిన ఉబ్బని యోగేశ్వర్, నల్లగొండ పట్టణంలోని బీటీఎస్‌కు చెందిన వల్లూరి యువరాజ్, పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన బాలెం రాజేష్, హైదరాబాద్‌కు చెందిన దస్తర్ బండిషఫీ సంవత్సర నుంచి రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో తాళం వేసిన ఇళ్లలో రాత్రి సమయాల్లో దొంగతనాలు చేస్తున్నారు. వీరు నల్లగొండలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఓ లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నారు. వీరి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉందని మంగళవారం సాయంత్రం నల్లగొండ టూటౌన్ పోలీసులకు సమాచారం అందింది. వెంటనే పోలీసులు అక్కడికి నిందితులను అరెస్టు చేసి విచారణ చేశారు. బాలెం రాజేష్, దస్తర్ బండిషఫీ గతంలో హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్, సరూర్‌నగర్, కూకట్‌పల్లి, బంజారాహిల్స్ పరిధిలో ద్విచక్ర వాహనాలు దొంగతనం చేశారు. ఉబ్బని యోగేశ్వర్ తుర్కంజెల్‌లో నివాసం ఉంటూ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. బాలెం రాజేష్, దస్తర్ బండిషఫీ అతనికి పరిచయమయ్యారు. వీరు తాగుడుకు, విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని రాత్రి సమయాల్లో దొంగతనాలు చేసేవారు. యోగేశ్వర్ తన స్నేహితుడైన వల్లూరి యువరాజ్ చంద్ర, సాయికుమార్, శ్రీకాంత్‌లకు ఈ విషయం చెప్పారు. రాజేష్, దస్తర్ బండిషఫీలు, మనోజ్ ముఠాగా ఏర్పడి ద్విచక్ర వాహనాలతో పాటు తాళం వేసిన ఇళ్లలో దొంగతనం చేసేవారు. నిందితుల నుంచి రూ.25లక్షలు విలువ చేసే 20 తులాల బంగారు అభరణాలు, 1.800కిలోల వెండి ఆభరణాలు, వెండి చెంబు, పళ్లెం, ద్విచక్ర వాహనం, రెండు ల్యాప్‌టాప్‌లు, నాలుగు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాలో సభ్యుడు తలారి మనోజ్ గంజాయి కేసులో ప్రస్తుతం జైలులో ఉన్నాడు. మరో ఇద్దరు నిందితులు సాయికుమార్, శ్రీకాంత్‌లు పరారీలో ఉన్నారు. నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి పర్యవేక్షణలో నల్లగొండ టూటౌన్ సీఐ రాఘవరావు ఆధ్వర్యంలో కేసు ఛేదించిన టూటౌన్ ఎస్ఐ సైదులు, రూరల్ ఎస్ఐ సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజ్, కానిస్టేబుల్ లావురి బాలకోటి, శంకర్, జానకిరాం, ఎంఏ పరూఖ్‌లను ఎస్పీ అభినందించి రివార్డులు అందజేశారు.

దేవాలయ భూముల్లో రోడ్డు పనులేంటి?



రోడ్డు పనులను అడ్డుకుంటున్న గ్రామస్థులు

చిట్యాల రూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : దేవాలయ భూముల్లో ప్రైవేట్ వెంచర్ కోసం రోడ్డు ఎలా నిర్మిస్తారని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామస్థులు పనులను అడ్డుకున్నారు. బుధవారం గ్రామశివారులో శ్రీతిరుమలనాథస్వామి దేవాలయానికి సంబంధించిన భూముల నుంచి ప్రైవేటు వ్యక్తులు చేయిస్తున్న రోడ్డు పనులను గ్రామస్థులు అడ్డుకున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం పరిధిలో రసాయన పరిశ్రమ, ప్రైవేటు వెంచర్‌ను ఏర్పాటుచేస్తున్న నిర్వాహకులు తిరుమలనాథస్వామి ఆలయానికి సంబంధించిన భూముల నుంచి రోడ్డు ఏర్పాటుచేసేందుకు పనులు చేపడుతున్నారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు పలువురు అక్కడకు చేరుకుని పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను అడ్డుకున్నారు. రహదారి పనులపై కలెక్టర్‌కు, రెవెన్యూ అధికారులు, దేవాదాయధర్మాదాయశాఖకు పలుమార్లు వినతిపత్రాన్ని అందజేశామని, ఆలయ భూముల్లో కట్టడాలు చేయకూడదని ఆదేశాలు జారీచేశారని గుర్తుచేశారు. దేవాలయ భూముల్లో పనులు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయ భూములున్న గుట్ట చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలన్నారు. భూములు ఆక్రమించకుండా, పనులు చేపట్టకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని కలెక్టర్‌ను, అధికారులను కోరారు. కార్యక్రమంలో పొట్లపల్లి చిన్నస్వామిగౌడ్, పొట్లపల్లి చినలింగయ్య, పొట్లపల్లి వేణు, ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్, మాచర్ల యాదగిరి, పొట్లపల్లి స్వామి, నందిపాటి శ్రీకాంత్, ఏర్పుల అశోక్, గుండెబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

నందికొండ మునిసిపల్ కమిషనర్‌కు హెచ్‌ఆర్‌సీ నోటీసులు

- గతేడాది తాగునీటి ట్యాంకులో కోతులు పడిన ఘటనపై



మంచినీటి ట్యాంక్ నుంచి కోతుల కళేబరాలను తీస్తున్న సిబ్బంది(ఫైల్‌ఫొటో)

నాగార్జునసాగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో విజయవిహార్‌లోని తాగునీటి ట్యాంకులో 30కోతులు చనిపోయిన సంఘటనపై నందికొండ మునిసిపల్ కమిషనర్‌కు హెచ్‌ఆర్‌సీ నోటీసులు జారీ చేసింది. గతేడాది ఏప్రిల్ 2వ తేదీన ఘటన వెలుగులోకి వచ్చింది. దీంతో స్పందించిన ఎన్ఎస్పీ, మునిసిపల్ అధికారులు కోతుల కళేబరాలను నీటిట్యాంకులోంచి తీయించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అధికార, ప్రతిపక్ష నాయకులు, మానవహక్కుల సంఘం అధికారులు నీటి ట్యాంకును పరిశీలించారు. ప్రభుత్వం స్పందించి నీటిట్యాంక్‌ను కూల్చివేసి నివాస గృహాలకు పైప్‌లైన్ ద్వారా నేరుగా నీటిని సరఫరా చేయించింది. ఈ ఘటనపై సమాచార హక్కుల సంఘం ప్రజావేగు అధ్యక్షుడు కస్నెకంటి క్రాంతికుమార్ రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన సంఘం నందికొండ మునిసిపల్ కమిషనర్‌కు ఈ ఘటనపై ఆగస్టు 4వ తేదీలోగా నివేదికలు అందజేయాలని నోటీసులు జారీ చేశారు.

ఈ నోటీసులను జిల్లా కలెక్టర్ ద్వారా బుధవారం నందికొండ మునిసిపల్ కమిషనర్ అందుకున్నారు. నివేదికను మానవ హక్కుల సంఘానికి అందజేస్తానని కమిషనర్ గురులింగం తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



కట్టంగూరులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

కట్టంగూరు / మర్రిగూడ/ చండూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): విద్య, ఉపాధ్యాయ రంగంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నల్లగొండ జిల్లా కట్టంగూరు, మర్రిగూడ, చండూరు మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలని, జీవో నెంబర్ 25ను సవరించి ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. 40 మంది విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. కట్టంగూరులో డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకులు, టీఎస్‌యూటీఎఫ్ ఆడిట్ కమిటీ కన్వీనర్ మురళయ్య, మర్రిగూడలో డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పాక నాగేంద్రమ్మ, మండల ప్రధాన కార్యదర్శి పున్న కృష్ణయ్య, మండల నాయకులు రాజీయుద్దిన్, వెంకటయ్య, శ్రీనివాస్, సుమలత, చండూరులో యూఎస్పీసీ జిల్లా నాయకులు చిక్కుళ్ళ రామలింగయ్య, నాంపల్లి సైదులు, బొమ్మరబోయిన సైదులు, సతీష్, శ్రీనివాస్, నర్సింహాచారి, యాదగిరి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి



మోటార్‌పైనే ఒరిగి మృతి చెందిన శ్రీను

నేరేడుచర్ల, జూలై 23 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో విద్యుదాఘాతంతో రైతు మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన నగరి శ్రీను(57) గ్రామ శివారులో తనకున్న 23గుంతల భూమిలో సాగు చేస్తున్నాడు. బుధవారం ఉదయం నారుమడికి యూరియా చల్లి నీరు పెట్టేందుకు పొలం పక్కనే వున్న వాగుపై అమర్చిన మోటార్‌ను ఆన్ చేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుదాఘాతంతో మోటార్‌పై పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సహచర రైతులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. శ్రీను మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుమారుడు సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య



షేక్‌షకీల్ అహ్మద్ (ఫైల్)

నార్కట్‌పల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు మంగళవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ దగ్గుల క్రాంతికుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అమ్మనబోలు గ్రామానికి చెందిన షేక్ షకీల్‌అహ్మద్(29) అమ్మనబోలు గ్రామపంచాయతీలో కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. నూతన ఇంటి నిర్మాణం కోసం ఓ ఫైనాన్స్ సంస్థలో రూ.12లక్షల అప్పు చేశాడు. వాటిని తీర్చే మార్గం కరువై అప్పుల బాధతో మనస్థాపం చెందాడు. మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకున్నాడు. అతడి భార్య షేక్ నబియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు. షకీల్ అహ్మద్‌కు భార్యతో పాటు బాబు ఉన్నాడు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

చింతలపాలెం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ సందీప్‌రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ మండలం చిలుకూరు గ్రామానికి చెందిన కందుకూరి కోటేష్ సుతారి పనిచేస్తుంటాడు. రోజు మాదిరే పనికి రేవూరు నుంచి దొండపాడుకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. గంగమ్మగుడి వద్ద జగ్గయ్యపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అతడు నడుపుతున్న ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో కోటేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 అంబులెన్స్ వాహనంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోటేష్ బావ అరిగెల మోష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

దాడి కేసులో ఐదేళ్లు జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా

మోత్కూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో రైతు అంజయ్యపై గొడ్డలితో దాడి చేసి గాయపర్చిన కేసులో రైతు జానయ్యకు రామన్నపేట సివిల్‌కోర్టు జడ్జి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పినట్లు మోత్కూరు పోలీస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వరుసకు అన్నదమ్ములైన కాసర్ల అంజయ్య, కాసర్ల జానయ్య మధ్య వ్యవసాయ భూముల వద్ద గెట్టు తగాదా ఏర్పడింది. ఆ తగాదా నేపథ్యంలో 2020 ఏప్రిల్‌లో కాసర్ల జానయ్య దారికాచి అంజయ్యపై గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. తనపై హత్యాయత్నం చేశాడని అంజయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ హరిప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. రామన్నపేట సివిల్ కోర్టులో విచారణ జరిగింది. సాక్ష్యాలు, న్యాయవాదుల వాదనల అనంతరం కాసర్ల జానయ్యకు సివిల్‌కోర్టు జడ్జి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధించారని ఆయన చెప్పారు. జానయ్యను నల్లగొండ జైలుకు పంపినట్లు ఆయన చెప్పారు.

డ్రంకెన్ డ్రైవ్‌కేసులో...

సూర్యాపేట క్రైం, జూలై 23 (ఆంధ్రజ్యోతి) : మద్యం తాగి వాహనాలు నడిపిన వారిలో ఒకరికి జైలు శిక్ష, ముగ్గురికి జరిమానా విధించినట్లు సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీన సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామన్నారు. మోతాదుకు మించి నలుగురు మద్యం తాగినట్లు తెలిపారు. వారిని బుధవారం సూర్యాపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ కోర్టులో హాజరు పర్చగా మెజిస్ట్రేట్ బీవీ రమణ ఒకరికి ఒక రోజు జైలుశిక్షతో పాటు రూ.10000 జరిమానా, మిగిలిన ముగ్గురికి కలిపి రూ.3500 జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని స్పష్టం చేశారు. వాహనాలు నడిపే వారు విధిగా నిబంధనలు పాటించాలన్నారు.

అన్నిరంగాల్లో వెనకబడిన బీసీలు



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగరావు

మోత్కూరు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 65 శాతానికి పైగా ఉన్న బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడిపోయారని మన ఆలోచన సాధన సమతి (మాస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కటికం నర్సింగరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా మోత్కూరులో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు చైతన్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీల చేత జెండాలు మోయించుకుంటున్నాయే తప్ప రాజకీయంగా ఎదగనివ్వడం లేదన్నారు. మాస్ బీసీల్లో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తుందన్నారు. మండల నాయకుడు లింగంపల్లి రఘువర్ధన్‌రావు, మోత్కూరి బ్రహ్మ ఆచార్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జి చుక్క సత్యనారాయణ, గుణగంటి చంద్రశేఖర్, కలిమెల నర్సయ్య, బొడ్డుపల్లి మైసయ్య, మహ్మద్‌రఫీ, సోమయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

చిరుజల్లు కురిసె..



భువనగిరిలో కురుస్తున్న వర్షం



నల్లగొండలో గొడుగులు విక్రయిస్తున్న మహిళ



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బుధవారం మోస్తరు వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. కొన్ని చోట్ల ముసురుతో కూడిన వానలు, మరికొన్ని చోట్ల మోస్తరు వర్షాలు కురిశాయి. నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో వర్షాలు కురవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఇన్నాళ్లూ వరుణుడి కరుణకోసం ఎదురు చూసిన రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. తేలికపాటి వర్షాలు మొక్కలకు జీవం పోశాయి.





భువనగిరిలో కురుస్తున్న వర్షం



నల్లగొండలో గొడుగు సహాయంతో..



నల్లగొండ శివారులో మేఘావృతమైన ఆకాశం



భువనగిరిలో..

శ్రావణం.. శుభప్రదం

● నెలరోజులు ఆధ్యాత్మిక శోభ ● దేవాలయాల్లో కోలాహలం



నల్లగొండ కల్చరల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): అష్టైశ్వర్యాలు ప్రసాదించే మహాలక్ష్మీదేవి శ్రావణ నక్షత్రంలో జన్మించిన మహావిష్ణువును భక్తిశ్రద్ధలతో కొలిచే మాసం శ్రావణం. శ్రావణం పండుగల మాసం. భక్తులకు శుభాలనిచ్చేది. వర్ష రుతువుతో పరిసరాలు పచ్చగా కళకళలాడే కాలం. విశ్వావసు నామ సంవత్సరంలో ఈ నెల 25వ తేదీ నుంచి శ్రావణ మాసం ప్రారంభమై ఆగస్టు 23వ తేదీ వరకు ముగుస్తుంది. శ్రావణ మాసం, హిందూ సంస్కృతిలో ఆధ్యాత్మికత, భక్తి, ఆచారాలకు ప్రతీకగా నిలుస్తుంది. మహావిష్ణువుకు, శివుడికి, లక్ష్మీదేవికి ఎంతో ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో మహిళా భక్తులు ఉపవాసాలు, వ్రతాలు, పూజలతో నిమగ్నమవుతారు. ముఖ్యంగా సోమవారాలు శివుడికి, మంగళవారాలు పార్వతికి, అలాగే వరలక్ష్మీవ్రతం చేస్తారు. శుక్రవారాలు సామూహిక కుంకుమ పూజలు చేస్తారు. శ్రావణ మాసంలో హిందువులు వ్రతాలకు, పూజలకు ప్రాధాన్యం ఇస్తారు. శ్రావణ మాసంలో మహిళల హడావిడి ఉంటుంది. సాక్షాత్తు శ్రీమన్నారాయణుడైన విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రావణం అనే పేరుతో శ్రావణ మాసం ఉద్భవించిందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే విష్ణుమూర్తి భార్య లక్ష్మీదేవికి శ్రావణ మాసం అంటే ఎంతో ఇష్టమని పండితులు అంటున్నారు. మొదటి 15 రోజుల్లో వరలక్ష్మీ వ్రతం, నాగపంచమి, రాఖీపౌర్ణమి వస్తే, పౌర్ణమి తర్వాత వచ్చే పాడ్యమి నుంచి అమావాస్య వరకు ప్రత్యేక రోజులు ఉంటాయని పండితులు చెబుతున్నారు.


శ్రావణ పండుగలు ఇలా..

ఈనెల 25న మొదటి శ్రావణ శుక్రవారం, 29న మొదటి శ్రావణ మంగళవారం, ఆగస్టు 1న రెండో శ్రావణ శుక్రవారం, 3న ఫ్రెండ్ షిప్‌డే, 5న శ్రావణ మంగళవారం, 8న మూడో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం, మంగళగౌరి వ్రతం, 9న జంధ్యాల పౌర్ణమి రాఖీ పండుగ, 12న మూడో శ్రావణ శుక్రవారం, 15న నాలుగో శ్రావణ శుక్రవారం, 16న కృష్ణాష్టమి, 19న నాలుగో శ్రావణ మంగళవారం, 22న శనివారం పొలాల అమావాస్యతో శ్రావణ మాసం ఆఖరి రోజు పూలు, ఆగస్టు 24వ తేదీ నుంచి బాద్రపదమాసం మొదలవుతుంది.

శ్రావణ మాసంలో పాటించే పద్ధతులు

నెలరోజులు ఉపవాస దీక్షలు చేయాలి. శ్రావణ మాసం జ్ఞానోదయం పొందడానికి సహాయపడే అనే నమ్మకాలు, ఆచారాలతో నిండి ఉంటుంది. సాత్వికాహారం తీసుకోవాలి. నిత్యం తల స్నానాన్ని ఆచరించాలి. మాంసాహారం తీసుకోవద్దు. వెల్లుల్లి, ఉల్లిపాయలు వాడకూడదు. పురాణాలు చదవడం, శ్లోకాలను పఠించడం. ఇష్టదైవాలను భక్తిశ్రద్ధలతో పూజించాలి.

సాగర్ కుడి కాల్వకు సాగు నీటి విడుదల



కుడి కాల్వకు విడుదలవుతున్న నీరు

నాగార్జునసాగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని కుడి కాల్వ ఆయకట్టుకు ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ అధికారులు బుధవారం సాయంత్రం నీటిని విడుదల చేశారు. కుడి కాలువ పరిధిలో 11.50లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఎస్ఈ కృష్ణమూర్తి తెలిపారు. ఈ నెల 18వ తేదీన తాగు, సాగు నీటి అవసరాలకు 154 టీఎంసీల నీరు కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నివేదికలు అందజేశామని ఆయన తెలిపారు. దీంతో గంటకు 500 క్యూసెక్కుల నుంచి 3000 క్యూసెక్కులు వరకు పెంచుతూ నీటిని విడుదల చేస్తామని ఎస్ఈ చెప్పారు. కార్యక్రమంలో డీఈ శ్రీకాంత్, ఏఈ లుభారతి, సుధా, అనిత, రమణ తదితరులు పాల్గొన్నారు.

మూసీకి కొనసాగుతున్న వరద

కేతేపల్లి, జూలై 23(ఆంధ్రజ్యోతి): మూసీ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద కొనసాగుతోంది. హైదరాబాద్ నగరంతో పాటు ఎగువ మూసీ పరివాహక ప్రాంతాల్లో రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు దిగువనగల మూసీ ప్రాజెక్టు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. 645అడుగులు(4.46టీఎంసీలు) పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం గల ప్రాజెక్టు నీటిమట్టం రెండు రోజుల క్రితం వరకూ 641అడుగులుగా ఉంది. ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లోతో ప్రాజెక్టు నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 643అడుగులు(3.92టీఎంసీలు)గా నమోదైంది. ఎగువ నుంచి 1799.06 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టుకు 570.24క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది.

సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడి..



నాగరాజుకు సీపీఆర్ చేస్తున్న మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు

భువనగిరి రూరల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడి గుండెపోటుకు గురైన వ్యక్తికి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడారు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండల పరిధిలోని గంగసానిపల్లిలో బుధవారం జరిగింది. భువనగిరి పట్టణానికి చెందిన ఎస్. నాగరాజు ద్విచక్ర వాహనంపై యాదగిరిగుట్ట నుంచి భువనగిరికి వస్తుండగా మార్గమధ్యలోని గంగసానిపల్లి వద్ద గుండెపోటుకు గురై కిందపడ్డాడు. అదే మార్గం నుంచి వస్తున్న మదర్ డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు గమనించి నాగరాజుకు సీపీఆర్ చేసి కాపాడారు. దీంతో అతను ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అనంతరం 108 అంబులెన్స్‌లో భువనగిరిలోని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

నల్లగొండ(కలెక్టరేట్), జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారతీయ కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ఎకరానికి రూ.15వేలు ఇస్తామని, పదిరకాల వ్యవసాయ ఉత్పత్తులకు క్వింటాకు రూ.500లు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరపై బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని అన్నారు. పది రకాల పంటలకు వరిధాన్యం, మొక్కజొన్న, కందులు, సోయాబీన్స్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకుకు రూ.500 బోనస్ చెల్లించాలన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమాను అమలు చేయాలని కోరారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, బీజేపీ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, పిల్లి రామరాజుయాదవ్, నూకల వెంకటనారాయణరెడ్డి, భవనం మధుసూదన్‌రెడ్డి, వెంకటరెడ్డి, బండారు ప్రసాద్, మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్, పోతపాక లింగస్వామి, గుండ కండ్ల సాయన్న, బీపంగి జగ్జీవన్, కట్ట వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

41 రోజుల్లో రూ.2.45 కోట్ల హుండీ ఆదాయం

యాదగిరిగుట్ట, జూలై 23 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ఖజానాకు 41రోజుల్లో రూ.2.45కోట్ల హుండీ ఆదాయం సమకూరింది. జూన్ 12నుంచి ఈ నెల 22 వరకు దర్శించుకున్న భక్తులు హుండీల్లో సమర్పించిన కాను కలను దేవాదాయ కమిషనర్, ఆలయ ఈవో ఎస్. వెంకట్రావు, అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి పర్యవేక్షణలో బుధవారం లెక్కించారు. రూ.2,45,48, 023 నగదుతోపాటు, 38గ్రాముల మిశ్రమ బంగారం, 2.800 కిలోల మిశ్రమ వెండి సమకూరింది.

విదేశీ కరెన్సీ	
అమెరికా	డాలర్లు 1,036
ఆస్ట్రేలియా	డాలర్లు 5
ఇంగ్లాండ్	పౌండ్లు 45
సౌదీ అరేబియా	రియల్ 5
సింగపూర్	డాలర్లు 10
కతార్	రియల్ 1/2
ఓమన్	బైస 500
అరబ్ ఎమిరేట్స్	ధీరమ్స్ 70
శ్రీలంక	రూపీ 500
మలేసియా	రింగిట్లు 23
కెనడా	డాలర్లు 20
బెహ్రెన్	దినార్స్ 2

శాస్త్రోక్తంగా నిత్యపూజలు

నిత్య పూజలు వైభవంగా నిర్వహించారు. సుప్రభాతంతో స్వామి అమ్మవారిని మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్ఠామూర్తులను అభిషేకరించి తులసీదళాలతో సహస్రనార్చనలు జరిపారు. ప్రధానాలయం అష్టభుజి ప్రాకార మండపంలో స్వామిఅమ్మవారిని అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవాహన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుకల్యాణోత్సవ పర్వాలు ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. సాయంత్రం ముఖమండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు అంకార వెండిజోడు సేవలు, సహస్రనార్చనలు జరిపారు. పాతగుట్ట ఆలయంలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నిత్య పూజలు కొనసాగాయి. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.9,40,122 ఆదాయం సమకూరినట్లు ఈవో ఎస్. వెంకట్రావు తెలిపారు. స్వామివారిని సినీనటుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు మురళీమోహన్ దర్శించుకున్నారు.



పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

మిగులు భూములు పేదలకు పంచాలి

బీబీనగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి): భూమిలేని పేదలకు మిగులు భూములు పంచాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి. నాగయ్య డిమాండ్ చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్‌లో బుధవారం జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడారు. గత పాలకులు పదేళ్లుగా మాయమాటలు చెప్పి కాలయాపన చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను పేదలకు పంచడంలో ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు. రాష్ట్రంలో లక్ష మందికి పైగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారందరికీ 120గజాల స్థలంఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, పద్మ, నారి అయిలయ్య, వెంకటేశ్వర్‌రావు, యాదగిరి, కొండమడుగు నర్సింహ, మాటూరి బాలరాజుగౌడ్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్యలో ప్రవేశాలు

నల్లగొండ టౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా విశ్వవిద్యాలయం డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ, పీజీ, డిప్లొమోలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాంరెడ్డి, సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ వెల్దండి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ తెలుగు, సంస్కృతం, ఇంగ్లీష్, ఫిలాసఫీ, సోషియాలజీ, ప్రభుత్వ పాలనాశాస్త్రం, అర్థశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రం, సైకాలజీ, ఎంకాం, ఎమ్మెస్సీ గణిత శాస్త్రం, స్టాటిస్టిక్స్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 30 కాంబినేషన్లలో డిగ్రీ కోర్సులు, తొమ్మిది రకాల డిప్లమా కోర్సులు, యోగాలో సర్టిఫికేట్ కోర్సులు ఉన్నాయని తెలిపారు.

మునుగోడును కలెక్టర్ దత్తత తీసుకోవాలి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



గట్టుప్పల్‌లో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

గట్టుప్పల్, జూలై 23(ఆంధ్రజ్యోతి): మునుగోడు నియోజకవర్గాన్ని దత్తత తీసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కలెక్టర్ ఇలా త్రిపాఠికి సూచించారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి లబ్ధిదారులకు బుధవారం రేషన్‌కార్డులు అందజేశారు. కొత్త మండలంగా ఏర్పడ్డ గట్టుప్పల్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు, సరైన రోడ్లు లేవని తెలిపారు. సమయం ఇస్తే మునుగోడు నియోజకవర్గ సమస్యలపై ఒక రోజు చర్చిస్తామని తెలిపారు. గట్టుప్పల్ మండలం కోసం ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి కుటుంబానికి రూ.4లక్షల ఆర్థిక సాయం చేశానన్నారు. తన రాజీనామాతో గత ప్రభుత్వం గట్టుప్పల్ మండలం, చండూరు డివిజన్ ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్. ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో మాధవరెడ్డి, నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి, రావుల రమేష్, జగన్నాథం, కర్నాటి శ్రీనివాసు, రావుల పర్వతాలు. తదితరులు పాల్గొన్నారు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తా

మునుగోడు, జూలై 23(ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్‌కార్డుల పంపిణీ చేశారు. పథకాలు నిజమైన పేదలకే అందాలన్నారు. అర్హులకు అందాల్సిన పథకాలు అనర్హులకు అందడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాంటి తప్పులను గుర్తించి చక్కదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో నిబంధనలను సడలించాలని తద్వారా పేదలకు మేలు జరుగనుందని అభిప్రాయపడ్డారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సంక్షేమ అభివృద్ధి పథకాలను ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే అమలు చేసేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలు దక్కాలన్న ఉద్దేశం ఉండటం, ఎమ్మెల్యే కృషి చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాఫ్కాబ్ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, చండూరు ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు తహసీల్దార్ ఎస్. నరేష్, ఎంపీడీవో ఎం. విజయ్‌భాస్కర్, చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బాగాంధీ, మహాత్మా జ్యోతిబా పూలే బాలికల, బాలుర గురుకుల విద్యాలయాలపై ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.

ముంపు గ్రామాల ప్రజల త్యాగాలు మరువరానివి

మర్రిగూడ: రిజర్వాయర్ నిర్మాణం కోసం నిర్వాసితులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కొనియాడారు. డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మండలంలో చేపడుతున్న చర్లగూడెం రిజర్వాయర్ ముంపు గ్రామమైన నర్సిరెడ్డిగూడెం బాధిత భూనిర్వాసితులకు బుధవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు. మునుగోడు నియోజకవర్గంలో సాగు, తాగునీరు అందించేందుకు మీ భూములు త్యాగం చేశారని ఎమ్మెల్యే అన్నారు.

బీఈడీ, ఎంఈడీ కళాశాలల తనిఖీపూర్తి

నల్లగొండ, జూలై 23(ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా యూనివర్సిటీ గుర్తింపు కోసం దరఖాస్తు చేసిన బీఈడీ, ఎంఈడీ, బీపీఈడీ కళాశాలలను ఈ నెల 19నుంచి 23వ తేదీ వరకు తనిఖీ చేసినట్లు అకాడమిక్ అడిషనల్ డైరెక్టర్ వై. ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ యూజీడీపీడీ కళాశాలలను ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సీనియర్ ప్రొఫెసర్, బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ తో కలిసి తనిఖీ చేసినట్లు తెలిపారు.

బహుదూరపు బాటసారులు



వర్షాలు కురుస్తున్న వేళ.. మూసీ పరివాహకమైన యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలంలో బాతులు సందడి చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం వరి కోతలు పూర్తవ్వగానే ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, గుంటూరు తదితర జిల్లాల నుంచి కొందరు బాతు పిల్లలను తీసుకొని భూదాన్ పోచంపల్లి మండలానికి వస్తుంటారు. మండల పరిధిలోని భీమనపల్లి రోడ్డు వెంట బాతుల సమూహం సందడి చేస్తూ కనిపించింది.

● భూదాన్‌పోచంపల్లి, ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు

జి.కృష్ణ, తహసీల్దార్, చిట్యాల



దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయనున్నట్లు తహసీల్దార్ జి.కృష్ణ తెలిపారు. ఇదివరకు రేషన్‌కార్డు ఉన్నవారు కార్డులో ఇతరులను కూడా చేర్చుతున్నామని, ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. బుధవారం 'ఆంధ్రజ్యోతి' తో ఆయన మాట్లాడారు.

(చిట్యాలరూరల్, ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి: కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నారా?

తహసీల్దార్: దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులను మంజూరు చేస్తుంది.

ఆంధ్రజ్యోతి: ఎంతమందికి రేషన్ కార్డులు మంజూరు చేశారు?

తహసీల్దార్: ఇప్పటివరకు సుమారు1620 రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. పెండింగ్‌లో ఉన్నవి కూడా మంజూరు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఇప్పటివరకు ఉన్న రేషన్‌కార్డుల్లో అదనంగా పేర్లు చేర్చుతున్నారా?

తహసీల్దార్: ఇదివరకు ఉన్న రేషన్ కార్డుల్లో అదనంగా పేర్లు చేర్చే వారి పేర్లను వారు దరఖాస్తు చేసుకుంటే యాడ్ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రేషన్‌కార్డు కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోవాలా, ప్రజాపాలనలో చేసిన దరఖాస్తుల రేషన్‌కార్డులు మంజూరయ్యాయా?

తహసీల్దార్: కొత్త రేషన్‌కార్డు కోసం మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రేషన్‌కార్డులు మంజూరు చేశాం. ప్రజాపాలన ద్వారా వచ్చిన దరఖాస్తులను విచారించి మంజూరు చేవాం. ఎవరివైనా పెండింగ్‌లో ఉన్నట్లయితే విచారించి మంజూరు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: రేషన్‌కార్డు దరఖాస్తు కోసం నిర్ణీత గడువు ఉందా? ఎప్పుడైనా చేసుకోవచ్చా?

తహసీల్దార్: రేషన్‌కార్డుల కోసం అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇది నిరంతర ప్రక్రియ.

ఆంధ్రజ్యోతి: మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు ఎప్పుడు పంపిణీ చేస్తారు?

తహసీల్దార్: చిట్యాలలోని బీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 22వ తేదీన నిర్వహించే సమావేశంలో ఎమ్మెల్యే వేముల వీరేశం రేషన్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు.

భూ సేకరణకు రైతులు సహకరించాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం
- బీవెల్లెంల ఉదయసముద్రం నుంచి కుడి కాల్వకు నీటి విడుదల

నార్కట్‌పల్లి, జూలై 23(ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రాహ్మణవెల్లెంల ఉదయసముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల పూర్తికి భూ సేకరణకు రైతులు పెద్ద మనసుతో సహకరించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం విజ్ఞప్తి చేశారు. నార్కట్‌పల్లి మండలంలోని బీ.వెల్లెంల జలాశయం కుడికాల్వకు బుధవారం ఆయన నీటిని విడుదల చేశారు. కృష్ణమ్మకు పసుపు, కుంకుమ, పూలు సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బ్రాహ్మణవెల్లెంల కాల్వల నిర్మాణం పూర్తయితే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నకిరేకల్ నియోజకవర్గంలోని 62వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. కుడికాల్వకు నీటి విడుదల ద్వారా నార్కట్‌పల్లి మండలంలోని గోపలాయపల్లి, నార్కట్‌పల్లి, ఎం.ఎడవల్లి, ఏపీలింగోటం, గచ్చుబావి చెరువులను నింపుతామన్నారు. తీవ్ర వర్షాభావ నేపథ్యంలో పత్తి, వరి పంటలను కాపాడేందుకు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఐదురోజుల ముందుగానే కాల్వకు నీటి విడుదల చేసినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు సాగునీటిని అందించడంలో విఫలమైందని, బీ.వెల్లెంల ప్రాజెక్టుపై వివక్ష చూపిందని అన్నారు. కాల్వల నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతులకు సమయోచితంగా తగిన న్యాయం చేస్తామని, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు, కాల్వల నిర్మాణ పనుల్లో ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేసిన ఈఈ గంగం శ్రీనివాస్‌రెడ్డి, డీఈఈ విఠలేశ్వర్‌లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రాజెక్టు ఈఈ గంగం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రోజుకు 150 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తామని ప్రాజెక్టు ఈఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రైతులు నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో పునరుద్ధరణలో భాగంగా కేటాయించిన 3 పల్లె వెలుగు బస్సులను నల్లగొండ ఆర్ఎం జాన్‌రెడ్డితో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిపోను అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తామన్నారు. డిపో పరిధిలో నిరర్థకంగా ఉన్న స్థలాన్ని వాణిజ్య సముదాయం నిర్మిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో ఇన్‌చార్జి డీఎం శ్రీనాథ్, ఏఈఈ నవీన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, నాయకులు ఐతరాజు యాదయ్య, దూదిమెట్ల సత్తయ్య, బండ సాగర్‌రెడ్డి, వడ్డే భూపాల్‌రెడ్డి, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సట్టు సత్తయ్య, నేతకాని కృష్ణయ్య, పుల్లెంల అచ్చాలు, జెరిపోతుల భరత్, వేముల నర్సింహ, సత్యం, సామ నరేందర్‌రెడ్డి, సిద్దగోని స్వామిగౌడ్, గోసుల భద్రాచలం, వాసుదేవ్, సమద్, నవీన్, శశిధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బిక్షపతి, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీ.వెల్లెంల రిజర్వాయర్ నుంచి కుడి కాలువకు నీటి విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

కనగల్, నార్కట్‌పల్లి,మునుగోడు, జూలై 23(ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ విద్యార్థి సంఘాల పిలుపు మేరకు జిల్లాలో బుధవారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను విద్యార్థి సంఘ నాయకులు మూసివేయించారు. విద్యార్థులతో రహదారులపై నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయమని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పదివేల టీచర్ పోస్టులకు ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి భర్తీ చేయాలన్నారు. గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను, హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మొటిక్ బిల్లులను విడుదల చేయాలన్నారు. ఫీజుల పేరుతో విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

● కనగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఇరుగంటి హరిచంద్ మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ అక్రం, ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడు ఆకారపు కుమార్, రఫీ, నాగరాజు, హేమంత్, ధనుంజయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

● నార్కట్‌పల్లిలో నార్కట్‌పల్లిలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు ఆమనగంటి అయిలయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దుబ్బాక అరుణ్‌కుమార్, చింతల నగేష్, తనీష్, శివ, శంకర్, రాంబాబు, సిద్ధు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

● మునుగోడులో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్‌ల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు.

ఘనంగా ఎంపీ చామల జన్మదిన వేడుకలు

నల్లగొండటౌన్, శాలిగౌరారం, చిట్యాల, జూలై 23(ఆంధ్రజ్యోతి): భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయన అనుచరులు, ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పలుచోట్ల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు పలువురు నాయకులు మాట్లాడుతూ ఎంపీ కిరణ్‌రెడ్డి చేసిన సేవా దృక్పథం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు. ప్రజల పక్షాన అహర్నిశలు శ్రమిస్తున్న ఆయన నాయకత్వం యువతకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు.

● నల్లగొండ పట్టణంలోని జిల్లా కేంద్రాస్పత్రిలో పర్వతం వేణు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్ ఆజాద్, కొండా వినయ్. రామిరెడ్డి శ్రవణ్‌రెడ్డి. మిరియాల సైదులు, గణేష్. శశిధర్ రెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

● శాలిగౌరారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నర్సింహ, సింగల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, నాయకులు చామల జైపాల్‌రెడ్డి, షేక్ ఇంతియాజ్ అహ్మద్, కట్టంగూరి సురేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపెల్లి కొమరయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ ఎర్ర రనీలయాదగిరి, రవి, నాయకులు వెంకటయ్య, వీరభద్రం, జనార్దన్, పరమేష్‌గౌడ్, అవిలయ్య, సోమయ్య, గోపీనాథ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని రామగిరి, శాలిలింగోటంలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఎంపీ కిరణ్ కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకుడు చాడ సురేందర్‌రెడ్డి, నాయకులు చామల వెంకట రమణారెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, మహేష్, సత్తయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పెర్కకొండారంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు నూక కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.

● చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు పోకల దేవదాస్, జడల చినమల్లయ్య, ఏర్పుల పరమేశం, ఇబ్రహీం, సత్తయ్య, రాంరెడ్డి, మధు పాల్గొన్నారు.



శాలిగౌరారంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు

కేతేపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి జె.హరీష్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. దుకాణాల్లో యూరియా నిల్వలను పరిశీలించారు. ఇప్పటి వరకు వ్యాపారులు విక్రయించిన ఎరువులు, విత్తనాల విక్రయ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల డీలర్లు యూరియాను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఈపాస్ యంత్రాలతో విక్రయించాలని సూచించారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌కు అవసరమైన యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులు మండలంలోని డీలర్లు, పీఏసీఎస్, ఏఆర్ఎస్‌కే, ఎన్‌డీసీఎంఎస్‌లలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువుల దుకాణదారులు ఇష్టారీతిగా ఎరువులు, పురుగు మందులు విక్రయించవద్దని సూచించారు. ఎమ్మార్పీ ధరలకు విత్తనాలు, ఎరువుల విక్రయాలు విధిగా ఈపోస్ యంత్రాల ద్వారానే విక్రయించాలన్నారు. నిల్వలకు యంత్రంలో తేడాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ రమాదేవి, ఏవో బి.పురుషోత్తం, ఆర్ఐ వెంకన్న తదితరులు ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి హరీష్

ఇళ్ల నిర్మాణాలు వేగంగా చేపట్టాలి

చిట్యాలరూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ను లబ్ధిదారులు వేగంగా చేపట్టేలా చూడాలని అధికారులు, పంచాయతీ కార్యదర్శులను మండల ప్రత్యేక అధికారి శ్రవణ్‌కుమార్ సూచించారు. చిట్యాల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మాణాలు ఆలస్యమైతే బిల్లులు కూడా ఆలస్యంగా వస్తామని, అందుకు పనులు వేగవంతం చేయాలన్నారు. శానిటేషన్ పనులు, ఉపాధిహామీ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఎస్‌పి జయలక్ష్మి, ఏవో పగిడిమర్రి గిరిబాబు, సూపరింటెండెంట్ గంపల మనోహర్, ఏపీవో శ్రీలత, పంచాయతీ కార్యదర్శు లు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి శ్రవణ్‌కుమార్

అలుగుపోస్తున్న తొండ్లాయి చెరువు

నార్కట్‌పల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నార్కట్‌పల్లి మండలంలోని తొండ్లాయి చెరు వు జలకళను సంతరించకుంది. మత్తిడి దూకుతుండటంతో చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. చెరువు నిండి అలుగుపోస్తుండటంతో యువకులు చెరువుల వద్ద సందడి చేస్తున్నారు. చేపలు పట్టడం కోసం గాలాలు వేస్తున్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నీటి చుక్క లేకపోయినా తొండ్లాయి చెరువు ఎగువన కురిసిన వర్షాల వరద నీటి రాకతో నిండి మత్తడి దునుకుంతుండటంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది.



అలుగుపోస్తున్న తొండ్లాయి చెరువు

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

శాలిగౌరారం, జూలై 23 (ఆంధ్రజ్యోతి): అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బైరబోయిన వెంకటేశం డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యూఎస్‌పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనంతరం తహసీల్దార్ జహీరుద్దీన్‌కు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు బి.సైదులు, కిషోర్, కె.యాదగిరి, పురుషోత్తం, జి.అంజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతానందన్ సేవలు మరువలేనివి


గట్టుప్పల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): అచ్యుతానందన్ వామపక్ష ఉద్యమానికి చేసిన సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మండలకేంద్రంలో కేరళ మాజీ ముఖ్యమంత్రి, సీపీఎం మాజీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వీఎస్ అచ్యుతానందన్ చిత్రపటానికి బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీపీఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, సీపీఎం నాయకులు చాపల మారయ్య, కర్నాటి సుధాకర్, వల్లూరి శ్రీశైలం, కర్నాటి వెంకటేశం, టేకుమెట్ల కృష్ణ, యాదగిరి, నరసింహ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన మాజీ ఎంపీపీ

మర్రిగూడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): మర్రిగూడ తాజా మాజీ ఎంపీపీ గండికోట రాజమణిహరికృష్ణ బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్, నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకటరమణారెడ్డి, లక్ష్మీనర్సింహ, గోవర్ధన్, యాదగిరి, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి బి.వేణుగోపాలచారి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేసి చేశారు. మండలంలో 1694 మంది దరఖాస్తు చేసుకోగా 1494 మందికి కొత్త రేషన్‌కార్డు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాలశాఖ డీటీ రఘునందన్, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీరామదాసు శ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు జగన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌నాయక్, అనిల్‌రెడ్డి, మేతరి యాదయ్య, సురేందర్‌రెడ్డి, రమావత్ బీమానాయక్, శేఖర్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న వేణుగోపాలచారి

భవిత సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ, జూలై 23(ఆంధ్రజ్యోతి): మానసిక దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో బిట్టు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో ఉన్న భవిత సెంటర్‌ను ఆయన సందర్శించి పరిశీలించారు. మానసిక దివ్యాంగులైన వారిని ఈ భవిత సెంటర్‌కు వచ్చే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆయన వెంట జడ్పీ హస్కూల్ హెచ్ఎం కళా శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్ ఉన్నారు.

శాలిగౌరారంలో భారీ వర్షం

- జలమయమైన లోతట్టు ప్రాంతాలు

శాలిగౌరారం, జూలై 23(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజామున వరకు భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. దాదాపు 5 సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు తహసీల్దార్ జహీరుద్దీన్ తెలిపారు. ఈ వర్షం మెట్ట పంటలకు ప్రాణం పోసినట్లయింది.

దోబూచులాట

(5వ పేజీ తరువాయి)



నిర్మించినట్లు తేల్చి సర్వే కూడా చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆక్రమణకు గురైనప్పుడు చెరువులో అక్రమ నిర్మాణాలను కూల్చి హద్దులను ఏర్పాటుచేశారు. తిరిగి కొన్ని నెలలుగా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. గతంలో ఆక్రమణలు కూల్చి వేసిన అధికారులు నోటీసులు ఇచ్చారు. తిరిగి ఆక్రమణలు కొనసాగడం చూస్తుంటే కొందరు తెరవెనుక ఆక్రమణదారులకు అండదండలు కొనసాగించడం వల్లే ఇంకా కూల్చివేతలు చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆక్రమణలు జరగడంతోపాటు 86ఎకరాలు ఉన్న చెరువు శిఖం అన్యాక్రాంతమవుతుంటూ గతంలో అధికారులు చెప్పినా, ప్రస్తుతం రెవెన్యూ అధికారులు మొక్కుబడి సర్వే చేసి ఎలాంటి ఆక్రమణలు జరగలేదని రిపోర్టు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. గ తంలో ఉన్న చెరువు హద్దులు నడి చెరువులోకి పోవడం ప్రస్తుత అధికారులకు కనిపించడం లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది. అప్పుడు ఆక్రమణలు జరిగినట్లు ఇవే ప్రభుత్వ శాఖల అధికారులు చెప్పడంతోపాటు పోలీస్‌స్టేషన్‌లో ఆక్రమణదారులపై ఫిర్యాదులు కూడా చేశారు. ఇప్పటికైనా ఆక్రమణ నిర్మాణాలను తొలగించి చెరువు శిఖాలకు హద్దులు ఏర్పాటుచేసి ఫెన్సింగ్ నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పట్టించుకోవడం లేదు

వల్లభరావు చెరువులో ఆక్రమణ జరిగింది. ఆక్రమణలను తొలగించాలని రెవెన్యూ శాఖతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. నల్లగొండ రెవెన్యూ అధికారులు పలు అభివృద్ధి పనుల్లో బిజీగా ఉండటం వల్ల రాలేకపోతున్నట్లు చెప్పుతున్నారు. పోలీస్, రెవెన్యూ శాఖ ఉంటేనే ఆక్రమణలు తొలగించగలుగుతాం. వల్లభరావు చెరువు ఆక్రమణలు తొలగించాలని కోరుతూ నేను స్వయంగా నల్లగొండ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి మరో సారి కోరుతాను.

– సతీష్ చంద్ర, డీఈ నీటిపారుదల శాఖ, నల్లగొండ

ఫైల్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటాం

నల్లగొండలోని వల్లభరావు చెరువులో ఆక్రమణలు జరిగిన విషయంపై గతంలో ఉన్న ఫైల్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. నీటిపారుదల శాఖ, రెవెన్యూశాఖకు ఆక్రమణలు తొలగించాలని రాసిన లేఖ విషయం తమ దృష్టిలో లేదు. దీనిపై వెంటనే స్పందించి నిర్ణయం తీసుకుంటాం.

– కె.పరశురాం, తహసీల్దార్, నల్లగొండ

గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి

కేతేపల్లి, గట్టుప్పల్, కట్టంగూరు, మర్రిగూడ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): యువత గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ యాప్‌లబారిన పడి జీవితాలను చిత్తు చేసుకోవద్దని కేతేపల్లి తహసీల్దార్ రమాదేవి, గట్టుప్పల్, కట్టంగూరు, మర్రిగూడ ఎస్ఐలు సంజీవరెడ్డి, మునుగోటి రవీందర్, కృష్ణారెడ్డి అన్నారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ నుంచి ప్రారంభమయ్యే యువ చైతన్య సైకిల్‌యాత్ర పోస్టర్లను మండల కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆవిష్కరించి మాట్లాడారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. సమాజ మార్పు కోసం, డ్రగ్స్, గంజాయిని అరికట్టాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమాల్లో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్, నాయకులు దాసరి శంకర్, చెరుకు రమేష్, ఎ.రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

● గట్టుప్పలలో నిర్వహించిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల అధ్యక్షుడు టేకుమట్ల కృష్ణ, చేనేత కార్మిక సంఘం నాయకులు కర్నాటి వెంకటేశం, యాదయ్య, వ్యకాస మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, నాయకులు శివ, శ్రీశైలం పాల్గొన్నారు.

●కట్టంగూరులో నిర్వహించిన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్, నాయకులు గంట మల్లేష్, కక్కిరేణి స్వామి, సూరారపు విగ్నేష్ పాల్గొన్నారు.

● మర్రిగూడలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి ఎర్పుల యాదయ్య, టేకుమట్ల కృష్ణ, సలహాజ్ రామలింగాచారి తదితరులు పాల్గొన్నారు.



సైకిల్ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఐ సంజీవరెడ్డి

తొలిబోనాల జాతరను విజయవంతం చేయాలి

చిట్యాలరూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): శ్రావణమాసం పురస్కరించుకుని దర్వేశిపురంలో నిర్వహించే కుమ్మరుల శ్రావణమాస బోనాల జాతర విజయవంతం చేయాలని కుమ్మరిసంఘం రాజకీయ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాచకొండ కిష్టయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గుండ్రాంపల్లిలో బుధవారం కుమ్మరుల బోనాల జాతరకు సంబంధించిన కరపత్రాలను నల్లగొండ జిల్లా కుమ్మరిసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మంపాటి సతీష్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27వ తేదీన దర్వేశిపురం రేణుకాఎల్లమ్మఆలయంలో కుమ్మరుల ఆధ్వర్యంలో తొలిబోనాల జాతరకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కమ్మంపాటి సతీష్, రాచకొండ ఐలయ్య, ముత్యాలు, శ్రీనివాస్, ఆరూరి నర్సింహ, వెంకటేశం, సత్తయ్య. శివయ్య. లక్ష్మయ్య. రాములు, లింగస్వామి, మల్లేష్, శేఖర్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : కుమ్మరుల తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలని జాతర ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు బిక్షపతి కోరారు. కుమ్మర సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ తొలి బోనాల జాతరకు నల్లగొండ జిల్లా నలుమూలల నుంచి కుమ్మరులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రాచకొండ కిష్టయ్య

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
నల్లగొండ
5
గురువారం 24 జూలై 2025

గరిష్ఠం 30.0
కనిష్ఠం 22.0

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	573.00 (264.1010)	1,21,967	5174
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	643.00 (3.92)	1799.06	641.11
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	154.460 (19.6320)	500	400

చికెన్ ధరలు | లైవ్ : రూ.144 | డ్రెస్ : రూ.220 | స్కిన్‌లెస్ : రూ.240

సాధికారత సాధిస్తున్న మహిళలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో ఆర్టీసీ ఆర్ఎం జానిరెడ్డి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలు ఉచిత ప్రయాణం చేస్తూ సాధికారత సాధిస్తున్నారని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. 'ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం'లో భాగంగా 200 కోట్ల మంది ప్రయాణించడాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా బుధవారం సంబురాలు నిర్వహించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. తాను ఢిల్లీలో విద్యార్థిగా ఉన్న సమయంలో ఢిల్లీ మెట్రో రైలు ప్రయాణ సౌకర్యం వల్లే డిగ్రీని పూర్తి చేయగలిగానని తెలిపారు. ఎంతో మంది మహిళలు చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల నిర్వహణకు ఉచిత ప్రయాణం ఎంతగానో మేలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నల్లగొండ రీజనల్ మేనేజర్ కె.జానిరెడ్డి, డీఆర్ఎం సుచరిత, నల్లగొండ డిపో మేనేజర్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ జిల్లాకు ఇసుక సరఫరా

జనగామ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నల్లగొండ జిల్లా నుంచి లక్ష క్యూబిక్ మీటర్ల ఇసుకను ఇచ్చేందుకు జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం తీర్మానించినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

గురుకులాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్‌లోని బీసీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. సాగర్ హిల్‌కాలనీలో బీసీ గురుకుల పాఠశాల వద్ద రూ.25లక్షలతో నిర్మించనున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డితో కలిసి ఆమె శంకుస్థాపన చేశారు.

హాలియా: అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను కలెక్టర్‌ఇలా త్రిపాఠి ఆదేశించారు. హాలియా ఐటీఐలో కొనసాగుతున్న ఏటీసీ పనులను ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డితో కలిసి ఆమె పరిశీలించారు. కార్యక్రమాల్లో సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ, గృహనిర్మాణ సంస్థ పీడీ రాజ్‌కుమార్, డీఈ శైలజ పాల్గొన్నారు.

దోబూచులాట



వల్లభరావు చెరువులో వెలిసిన నిర్మాణాలు

నల్లగొండ నడిబొడ్డులో ఉన్న వల్లభరావు (బతుకమ్మ కుంట) చెరువు శిఖం భూములు ఆక్రమణకు గురవుతున్నా నీటిపారుదల శాఖ, నల్లగొండ తహసీల్దార్ కార్యాలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. 86 ఎకరాల్లో ఉన్న వల్లభరావు చెరువు ఆక్రమణలతో కుంచించుకుపోతోంది. కొంతమంది ఆక్రమణదారులు చెరువు భూముల హద్దులను తొలగించి ప్రహరీ కట్టడమే కాకుండా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి ఆక్రమించుకున్నారు.

– (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

- నీటిపారుదల శాఖ మాయ.. రెవెన్యూ డ్రామా
- వల్లభరావు చెరువు ఆక్రమణల కూల్చివేతలో దాగుడుమూతలు
- రెవెన్యూ, పోలీస్‌లకు లేఖ రాసి చేతులు దులుపుకున్న నీటి పారుదలశాఖ
- తమకేమీ పట్టన్నట్లుగా వ్యవహరిస్తున్న రెవెన్యూ అధికారులు
- నల్లగొండ నడిబొడ్డులో కోట్ల రూపాయలు విలువైన చెరువు శిఖం హాంఫట్

బతుకమ్మ కుంట ఆక్రమణలపై 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనాలతో నీటి పారుదల శాఖ అధికారులు కొన్ని రోజుల క్రితం సర్వే నిర్వహించారు. ఆక్రమణ జరిగిందని, ఆ నిర్మాణం తొలగించాలని నల్లగొండ తహసీల్దార్‌తోపాటు టూటౌన్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడంతోపాటు లేఖలు రాశారు. నల్లగొండ ఆర్డీవో సైతం ఈ ఆక్రమణల గురించి లేఖ ఇచ్చారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పెడచెవిన పెట్టడంతోపాటు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇంతలో నల్లగొండ మండల రెవెన్యూ అధికారి ఒకరు బదిలీపై వెళ్లడంతో మరొకరు కొత్తగా ఆయన స్థానంలో వచ్చారు. గతంలో ఓ సర్వేయర్ ఎలాంటి సర్వేను నిర్వహించకుండానే ఆక్రమణలు లేవంటూ ఉన్నతాధికారులు తప్పుడు రిపోర్టు ఇచ్చిన విషయం నీటిపారుదల శాఖ అధికారులు గ్రహించి చెరువు శిఖం ఆక్రమణలకు గురైందని స్పష్టం చేస్తూ నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించారు. అయితే ఆక్రమణలు తొలగించే విషయంలో నీటిపారుదల శాఖ అధికారులు లేఖలు రాసి చేతులు దులుపుకోగా రెవెన్యూ అధికారులు అసలు స్పందించకుండా ఉండటం గమనార్హం. రూ.కోట్ల విలువైన చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురవుతుంటే ఉన్నతాధికారులు ఏమి చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఆక్రమణల కూల్చివేతలో నాన్చుడు ధోరణి

ఆక్రమణదారులు కొంతకాలంపాటు సద్దుమణిగినట్లు ఉండి మళ్లీ కొన్ని రోజులుగా చెరువు శిఖాన్ని ఆక్రమించే దిశగా అడుగులు వేస్తూ తమకు తోచిన విధంగా ఎలాంటి కాగితాలు లేకున్నా కొత్తగా కాగితాలు సృష్టించి ప్రహరీలు నిర్మించడం పలు ఆరోపణలకు తావిస్తోంది. ఈ చెరువు శిఖంలో నీటి పారుదల శాఖ అధికారులు గతంలో హద్దులు కూడా నిర్ణయించి దిమ్మెలను కూడా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ దిమ్మెలు నామరూపాలు లేకుండాపోయాయి. దీంతో ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రహరీలు నిర్మిస్తూ చెరువు శిఖాన్ని కబ్జా చేయడం గమనార్హం. ప్రస్తుతం మళ్లీ కొంతమంది ఆక్రమణదారులు చెరువు శిఖంలో హద్దులు నిర్ణయించినా, దాన్ని దాటుకుని వచ్చి ఏకంగా ప్రహరీలు నిర్మించడమే కాకుండా అందులో మట్టి నింపి సొంతం చేసుకునే ప్రయత్నాల్లో నిమగ్నం కావడం ఆశ్చర్యం కలిగిస్తుంది.


చెరువులపై పట్టు కోల్పోవడమే..

నీటి పారుదల శాఖ అధికారులు చెరువులపై పట్టు కోల్పోవడమే కాకుండా రూ.కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకునే దాఖలాలు లేవు. రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు వల్లభరావు చెరువు ఆక్రమణకు గురవుతున్నా, నిద్రావస్థలో ఉండటం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గతంలో వల్లభరావు చెరువును నీటిపారుదల శాఖ అధికారులు పరిశీలించడంతో పాటు వల్లభరావు చెరువులో ఆక్రమణలు వాస్తవమేనని సైతం పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం అప్పటి నీటిపారుదల శాఖ ఏఈఈ, రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు చెరువును సందర్శించి ఆక్రమణలు పెద్దఎత్తున జరిగాయని ఎఫ్‌టీఎల్‌తోపాటు బఫర్‌జోన్‌లో ప్రీకాస్టు సరిహద్దు గోడలను అక్రమముగా..

– మిగతా 8వ పేజీలో...

పిల్లల చెంతకే పుస్తకాలు


- పాఠశాలల్లో స్నేహపూర్వక గ్రంథాలయాలు
- అందుబాటులో నాణ్యమైన బాలసాహిత్యం
- ప్రతీరోజు గ్రంథాలయానికి ప్రత్యేక పీరియడ్



విద్యార్థుల్లో విజ్ఞానం పెంచడంతో వారిలో సృజనాత్మకతను వెలికితీసేందుకు గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయి. పాఠ్య పుస్తకాలతోపాటు సాహిత్య, ఇతిహాస, పురాణగాథలు వంటి వాటిని చదివితే వారిలో నైతిక విలువలతోపాటు సామాజిక స్పృహ అలవడుతుంది. అందుకే ప్రభుత్వం పిల్లల చెంతకే పుస్తకాలు తీసుకొచ్చే ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం గ్రంథాలయాలకు ప్రత్యేక పీరియడ్‌ను కేటాయించనుంది.

– (ఆంధ్రజ్యోతి-నల్లగొండ)

ప్రభుత్వ పాఠశాలల్లో స్నేహపూర్వక గ్రంథాలయాలను ఏర్పాటు చేసి వారిలో పుస్తక పఠన సామర్థ్యం పెంచడం, వారి జ్ఞాన తృష్ణను పెంచడం కోసం ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఇందుకు సంబంధించి పాఠశాలల్లో గ్రంథాలయానికి ఒక పీరియడ్‌తోపాటు, భాషాభివృద్ధి వాతావరణాన్ని కల్పించడంతోపాటు బాలల గ్రంథాలయ నిర్వహణ సమితిని ఏర్పాటుచేశారు. పిల్లలతోపాటు కుటుంబ సభ్యుల భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం జిల్లాకేంద్రంలో జిల్లాస్థాయిలో ఇప్పటికే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన అధికారులు ఈ నెల 24, 25 తేదీల్లో కాంప్లెక్స్ స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. విస్తరిస్తున్న ప్రపంచీకరణ నేపథ్యంలో ఏదైనా ఒక విషయాన్ని నేర్చుకోవడానికి పుస్తక పఠనం ముఖ్యం. దాన్ని అలవాటుగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. విషయ పరిజ్ఞానం పెంపొందించడం కోసం జిల్లావ్యాప్తంగా ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రతి రోజు గ్రంథాలయ పీరియడ్‌ను నిర్వహించనున్నారు. విరామ సమయంతోపాటు ప్రత్యేకంగా పుస్తక పఠనం చేపట్టేలా కార్యాచరణ రూపొందించారు. పుస్తక పఠనం వల్ల విద్యార్థుల భాషా విషయాలతోపాటు భాషేతర విషయాల్లో కూడా ప్రగతిని కూడా సాధించగల్గుతారని పేర్కొంటుంది. ఈ నేపథ్యంలో పాఠశాలల్లో గ్రంథాలయం బలోపేతానికి ప్రభుత్వం పూనుకుంది.



జిల్లాలో 1100 పాఠశాలలకు పుస్తకాలు అందజేత

ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లాలోని 1,100 పాఠశాలలకు లైబ్రరీలకోసం ప్రత్యేక పుస్తకాలను అందజేశారు. ఒక్కో పాఠశాలకు 115 పుస్తకాలను పంపిణీచేశారు. ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ముద్రించిన ఈ పుస్తకాల్లో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఎక్కువగా కథల పుస్తకాలు ఉన్నాయి. ప్రతీ కథ 11 పేజీల వరకు ఉంటుంది. పిల్లల్లో మౌలిక భాష, గణిత సామర్థ్యాలను పెంచడానికి ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరం నుంచి ఫంక్షనల్ న్యూమరసీ లెర్నింగ్ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని రూపొందించి నడిపిస్తున్నారు. దీంతోపాటు పఠన సామర్థ్యాన్ని పెంచడానికి గ్రంథాలయ పఠనం పెంపొందించడానికి కూడా ప్రత్యేక పీరియడ్‌ను కూడా కేటాయించారు. పఠన కార్యక్రమాన్ని ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో అంతర్భాగం చేశారు. పాఠశాల విద్యాశాఖ గ్రంథాలయం బలోపేతం చేయడంకోసం ప్రణాళికలు రూపొందించింది. ప్రతీ పాఠశాలలోని గ్రంథాలయాలను బలోపేతంగా నిర్వహించడానికి అవసరమైన అవగాహన కల్పించడానికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మార్గదర్శకాలను పంపించారు. బాలల గ్రంథాలయ నిర్వహణ కోసం సమితిని ఏర్పాటు చేశారు. గ్రంథాలయ విధి నిర్వహణతోపాటు గ్రంథాలయం ఉపాధ్యాయులకు సహాయ సహకారాలు అందిస్తూ గ్రంథాలయాలను పిల్లలకు చేరువచేసే బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'



ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, సబ్ కలెక్టర్

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఆయా శాఖల అధికారులకు తెలియజేసి 15 రోజుల్లో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, తహసీల్దార్ సురేష్ కుమార్, టూటౌన్ సీఐ మోతీరాం, వివిధ శాఖల అధికారులు శ్రీనివాసచారి, బాలాజీ, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ స్పాట్‌లను మరింత తగ్గించాలి

ఎస్పీ శరత్ చంద్ర పవార్



నార్కట్‌పల్లిలో బ్లాక్ స్పాట్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ

నార్కట్‌పల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వీలైనంత వరకు బ్లాక్ స్పాట్‌లను సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ తగ్గించేందుకు కృషి చేయాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ సూచించారు. నార్కట్‌పల్లిలో పట్టణంలోని రహదారులను ఎన్‌హెచ్‌ఏఐ, రాష్ట్ర రహదారులు, ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో 52 బ్లాక్ స్పాట్‌లు ఉండగా దఫాలుగా చేపట్టిన చర్యల వల్ల 46కు తగ్గాయని, వీటిని మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నార్కట్‌పల్లి-అద్దంకి రాష్ట్ర రహదారిపై రోడ్డును ఆక్రమించి హోటల్ నిర్వాహకులు వేసిన నిర్మాణాలను తొలగించాలని ఆదేశించారు. ప్రమాద నివారణ చర్యలపై పోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ, ఎస్ఐలు నాగరాజు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి: డీఈవో భిక్షపతి



కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో భిక్షపతి

పెద్దవూర, జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డీఈవో బొల్లారం భిక్షపతి అన్నారు. మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు మెరుగైన విద్యాబోధనతో పాటు మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, నిరసనలు



విద్యా సంస్థల బందు సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు

నల్లగొండరూరల్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నల్లగొండ జిల్లాలో బుధవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్ విద్యార్థి సంఘాల నాయకులు నల్లగొండ పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడంతో పాటు విద్యాసంస్థల ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలు విద్యార్థి సంఘాల నాయకులు బరిగల వెంకటేష్, ముదిగొండ మురళీకృష్ణ, ఖమ్మంపాటి శంకర్, పోలే పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల సమస్యలకు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్‌చార్జీలు పెంచాలని, హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాలయాల్లో మరుగుదొడ్లు, మంచినీరు, ల్యాబ్ లైబ్రరీ ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అంతేకాక ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్స్, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని నాయకులు కోరారు. బంద్‌లో విద్యార్థి సంఘాల నాయకులు ఆకారపు నరేష్, ఇందూరు సాగర్, కాజపాక సూర్యతేజ, ఎండీ సోయెల్, మహేష్, కిరణ్, అరుణ్, పోలే వెంకట్, లోకేష్, లింగస్వామి, ప్రభాకర్, బీవీ చారి పాల్గొన్నారు.

పౌష్టికాహారం, పరిశుభ్రతతో ఆరోగ్యం

ఆర్‌సీవో బలరాంనాయక్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌సీవోవో బలరాంనాయక్

మిర్యాలగూడ, జూలై 23(ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం, పరిశుభ్రతే ఆరోగ్యానికి తొలిమెట్టు అని గిరిజన గురుకులాల ఆర్‌సీవో బలరాంనాయక్ అన్నారు. 'పౌష్టికాహారం, శుభ్రమైన గురుకులం' అనే నినాదంతో ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్‌రెడ్డితో కలిసి బుధవారం మిర్యాలగూడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూరగాయలు ఎలా కడగాలి, వ్యక్తిగత పరిశుభ్రత ఎలా పాటించాలి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. పరిసర ప్రాంతాలు, పాత్రల శుభ్రత, కిచెన్ ఆర్గనైజేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సరిత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్వేతారెడ్డి, గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ అజయ్‌కుమార్‌పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్



మునుగోడులో ఎరువుల దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్, పక్కన ఆర్డీవో శ్రీదేవి


మునుగోడు, జూలై 23 (ఆంధ్రజ్యోతి): ఎరువులు, పురుగు మందుల దుకాణదారులు నిబంధనలు పాటించకుంటే చట్టప్రకారం చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. మునుగోడు మండల కేంద్రంలోని వివిధ ఎరువుల దుకాణాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సరుకుల నిల్వలు, విక్రయ బిల్లులు సరిగ్గా ఉన్నాయా అని లెక్కించారు. ఎరువులను ఈ పాస్ విధానంలో విక్రయించని ఓ దుకాణాదారుడిపై 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీదేవి, ఏడీఏ వేణుగోపాల్, ఇన్‌చార్జి తహసీల్దార్ నరేష్, ఎంఏవో పద్మజ ఉన్నారు.

'రైల్వే స్టేషన్ విచారణ కేంద్రంలో సిబ్బందిని నియమించాలి'

మిర్యాలగూడ టౌన్, జూలై 23(ఆంధ్రజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ విచారణ కేంద్రంలో సిబ్బందిని నియమించాలని ఆర్యవైశ్య విద్యార్థి విభాగ వ్యవస్థాపక అధ్యక్షుడు గుండా ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక రైల్వే కాలనీలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మిర్యాలగూడ స్టేషన్‌లో విచారణ కేంద్రంలో ఎప్పుడు చూసినా సిబ్బంది లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

నాగార్జునసాగర్, జూలై 23(ఆంధ్రజ్యోతి):నందికొండ మునిసిపాలిటీ పరిధిలో 5,7వ వార్డుల్లో ఎమ్మెల్సీ నిధులతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు 5వ వార్డు మాజీ కౌన్సిలర్ రమేష్‌జీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిల్‌కాలనీ, పైలాన్ కాలనీల్లో లైట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒక్కొక్క లైట్‌కు రూ. 2 లక్షల చొప్పున వెచ్చించి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.



రక్షణ గోడలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు

» భయాందోళనలో ప్రజలు » కంచె ఏర్పాటు చేయాలని స్థానికుల విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి-చింతపల్లి):
గ్రామాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని గొడకొండ్ల(వీ.టీ.నగర్), వెంకటంపేట(తీదేడు), పోలేపల్లి రాంనగర్, చాకిలిశేరుపల్లి, ఉమ్మాపురం, ఎం.మల్లేపల్లి, తదితర గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రధానంగా ట్రాన్స్‌ఫార్మర్‌కు రక్షణ గోడలతో పాటు విద్యుత్ తీగలు ఆందోళన కలిగిస్తున్నాయి. వేంకటేశ్వరనగర్(మాల్) మార్కెట్‌యార్డుకు, గొడకొండ్ల, పోలేపల్లిరాంనగర్‌తో పాటు చాకిలిశేరుపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగాయి. వాటి వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ఎప్పుడూ ఏం ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



వీటీనగర్ నుంచి మార్కెట్ యార్డు వెళ్లే దారిలో కంచె లేని ట్రాన్స్ ఫార్మర్



చాకిలిశేరుపల్లి వద్ద రక్షణగోడ లేని ట్రాన్స్‌ఫార్మర్

అధికారులు చొరవ తీసుకోవాలి



ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్‌వద్ద రక్షణగోడలతో పాటు హెచ్చరిక బోర్డు ఏర్పా టు చేయాలి. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించాలి.
-ఆకుతోట నరసింహ,
చిరువ్యాపారి(వెంకటేశ్వరనగర్)

ప్రతిపాదనలు పంపిస్తాం

మాల్ మార్కెట్ యార్డుతో పాటు గొడకొండ్ల, తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌వద్ద రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ప్రమాదాల జరగకుండా చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించడానికి కృషి చేస్తాం. - మురళీకృష్ణ, ఏఈ(చింతపల్లి).

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



దామరచర్లలోని దుకాణంలో ఎరువుల స్టాక్‌ను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి పత్యానాయక్

దామరచర్ల, జూలై 23(ఆంధ్రజ్యోతి): దుకాణదారులు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల ప్రత్యేకాధికారి ఎం.పత్యానాయక్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని, ఎన్‌డీసీఎంఎస్, ఎఫ్‌పీవో, రైతుమిత్ర కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులను రైతులకు ఈ-పాస్ ద్వారా విక్రయించాలని, ఎరువుల స్టాక్ వివరాలను బోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువులను ఎమ్మార్పీ కంటే అధికంగా విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏవో రుషేంద్రమణి తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి



చింతపల్లిలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

హాలియా, చింతపల్లి, జూలై23(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో బుధవారం హాలియా, చింతపల్లిలో తహసీల్దార్లకు వేర్వేరుగా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల సాధన కోసం ఆగస్టు 23న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి మహాధర్నాకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఉపాధ్యాయ ఖాళీ పోస్టుల వెంటనే భర్తీ చేసేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. చింతపల్లిలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాచమల్ల రమాదేవి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతపల్లి రవీందర్, సయ్యద్‌మియా, ఉపాధ్యక్షుడు చెన్ను వెంకట్‌రెడ్డి, మద్దెల ప్రసాద్ పాల్గొన్నారు. హాలియాలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి యూఎస్‌పీసీ మండల అధ్యక్షుడు సిలివేరు నారాయణ, ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్‌బాబు, సీనియర్ నాయకులు దొడ్డి సుందరయ్య, ఉపాధ్యక్షుడు బుడిపాక వెంకటేశం పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

● దేవరకొండ డీఎం రమేష్‌బాబు



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డీఎం రమేష్‌బాబు, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి

దేవరకొండ, జూలై 23(ఆంధ్రజ్యోతి): దేవరకొండ ఆర్టీసీ డిపో పరిధిలో బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని డిపో మేనేజర్ తల్లాడ రమేష్‌బాబు అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా బుధవారం డిపో పరిధిలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరకొండ డిపో పరిధిలో రూ.103.91 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ సిబ్బంది సహకారంతో అధిగమిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ బాలికల, బ్రిలియంట్ పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, సీఐ నర్సింహులు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, సిబ్బంది, మహిళా ప్రయాణికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



మేజర్ కాల్వ నుంచి నీటిని విడుదలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ రూరల్,జూలై 23(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని వజీరాబాద్, ముల్కలకాల్వ మేజర్ కాల్వల వద్ద ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి దిగువకు నీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇటీవల రైతు రుణమాఫీ చేసి, రైతుభరోసా అందించి వారి ఆర్థికంగా చేయూత నందించిందన్నారు. ఈ ఏడాది వరుణుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఎగువ నుంచి భారీగా నీరు ప్రాజెక్టుల్లోకి వచ్చి చేరుతుండడంతో జలాశయాలు నిండుకుండలా కళకళలాడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడ టౌన్ : మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ సంస్థ 200 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన సందర్భంగా బుధవారం బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. సంస్థ అధికారులు, ఉద్యోగుల సహకారంతోనే 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణ మైలురాయిని సులభంగా చేరుకున్నట్లు చెప్పారు. డిపో పరిధిలోని పలు ప్రాంతాలకు నూతనంగా బసు సర్వీసు ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆర్టీసీ అందరిదని, ఆదరించాలని డీఎం కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భారతీబాయి, యాదగిరి, జానకీరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన



ఓటు హక్కు గురించి తెలుసుకుంటున్న విద్యార్థి

హాలియా, జూలై23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్ష ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ మోదాల రవీందర్ అన్నారు. మంగళవారం పాఠశాలలో స్టూడెంట్ అకడమిక్ యాక్టివిటీలో భాగంగా పాఠశాలలో కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కెప్టెన్, వైస్ కెప్టెన్, క్రీడలు, సాంస్కృతిక, పర్యావరణ విభాగాలకు విద్యార్థులు పోటీల్లో నిలబడ్డారు. ఎన్నికల్లో విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో కెప్టెన్‌గా మణికంఠ, వైస్ కెప్టెన్‌గా శివకుమార్, క్రీడలు రాఘవ, సాంస్కృతిక ఇస్మాయిల్, సాహిత్య విభాగంలో తనుశ్రీ గెలుపొందగా వారిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్‌రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, ఉపాధ్యాయులు అభినందనించారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ



ఐటీఐ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే జైవీర్, తదితరులు

హాలియా, జూలై23(ఆంధ్రజ్యోతి): మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. హాలియా ఐటీఐ ప్రాంగణంలో బుధవారం మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ పరిసరాల్లో అందుబాటులో ఉండే స్థలాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభు త్వం కూడా పర్యావరణ పరిరక్షణకు విశేష ప్రాధాన్యతను ఇస్తుందని ప్రభుత్వానికి ప్రజలు కూడా సహకరించాలన్నారు.

వారి వెంట కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, కుందూరు వెంకట్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, గౌని రాజారమేష్‌యాదవ్, రాజాప్రతాప్, భగవాన్‌నాయక్, చెరుపల్లి ముత్యాలు, అంజనేయులు, సైదులు తదితరులు ఉన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



దేవరకొండలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు

ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్ :విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధ వారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు మూసివేయించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈవో పోస్టులు భర్తీ చేయడంతో పాటు ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావొస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ కు మంత్రిని కేటాయించలేదని అన్నారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న రూ.8600 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు దోపిడీని అరికట్టాలన్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా పాఠ్యపుస్తకా లు, ఇవ్వలేదని, ఉపాధ్యాయ, లెక్చరర్ల ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్‌పాస్ ఇవ్వాలని, మధ్యాహ్న భోజనం మెనూ చార్జీలను పెంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పలు మండలాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ జూనియర్ కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

కుమ్మరుల బోనాలను జయప్రదం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న కుమ్మర సంఘం నాయకులు

కొండమల్లేపల్లి, జూలై 23(ఆంధ్రజ్యోతి) : కనగల్ మండలం దర్వేశిపురం ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద కుమ్మరి శాలివాహన సంఘం బోనాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన బోనాల పండుగ నిర్వహించనున్నట్లు ఏడుకొండలు వెంకటేశం తెలిపారు. కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్ ఆధ్వర్యంలో స్థానిక కొండమల్లేపల్లిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కుమ్మరి శాలివాహన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో బోనాల పండుగ నిర్వహించినున్నట్లు ఇందుకు జిల్లా స్థాయిలో కమిటీని ఎన్నుకున్నట్లు చెప్పారు.. అనంతరం బోనాల జాతరకు సంబంధించి కరపత్రం ఆవిష్కరించారు. సమావేశంలో తోటపల్లి కిరణ్, మాడ్గుల యాదగిరి, బొడ్డుపల్లి ఎల్లయ్య, దశరథ వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రశాంత్ దేవను సన్మానం

కొండమల్లేపల్లి, జూలై 23(ఆంధ్రజ్యోతి): అమెరికాలోని నార్త్ డకోటా స్టేట్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ రీసెర్చ్ అసిస్టెంట్‌గా ఎంపికైన మండలంలోని పెద్దమూల గ్రామానికి చెందిన యేనిక ప్రశాంత్ దేవను బుధవారం వివిధ సంఘాల నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా యేకుల రాజారావు మాట్లాడుతూ మారుమూల గ్రామం నుంచి ప్రశాంత్ అమెరికా వరకు చేరుకోవడ అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యేకుల సురేష్, బోయిని చంద్రమౌళి, నూనె సురేష్, పర్వతాలు, జనార్దన్ పాల్గొన్నారు.

4న అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహావిష్కరణ



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్, జూలై 23 (ఆంధ్రజ్యోతి): గుర్రంపోడు మండలం చేపూరు గ్రామంలో ఏర్పా టు చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను ఆగస్టు 4వ తేదీన ఆవిష్కరించనున్నారు. ఆవిష్కరణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను స్థానిక హిల్ కాలనీలో మాజీ మంత్రి జానారెడ్డి తన నివాసంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, విగ్రహాల కమిటీ చైర్మన్ నరేందర్ మాదిగ, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, భగవాన్ నాయక్, అశోక్ రెడ్డి, వల్లభ్‌రెడ్డి, విక్రం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సౌండ్ సిస్టం బహూకరణ

తిరుమలగిరి(సాగర్), జూలై 23(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అందరూ సహకరించాలని ఎంఈవో కొనమంచలి శ్రీనివాస్ కోరారు. మండలంలోని నాయకునితండా ప్రాథమిక పాఠశాలకు పరిక లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంషాబాద్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పరిక నాగభూషణం సౌండ్ సిస్టమ్ బహూకరించారు. సౌండ్ సిస్టమ్‌ను బుధవారం ఎంఈవో పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పాఠశాల లో విద్యార్థుల సంఖ్యను పెంచడం కోసం ఉపాధ్యాయులు చేసిన కృషిని, సహకరించిన గ్రామస్థులను అభినందించారు. గ్రామస్థుల సహకారంతో పాఠశాలలో పెయింటింగ్ వేయడంతోపాటు ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు మెరావత్ మునినాయక్, ఉపాధ్యాయులు మెరావత్ భాను, రంగా, రామాచారి, నాగేందర్ పాల్గొన్నారు.

మానసికాభివృద్ధికి శ్రద్ధ తీసుకోవాలి

వేములపల్లి, జూలై 23 (ఆంధ్రజ్యోతి): చిల్డ్రన్స్ హోంలో ఉన్న చిన్నారుల మానసిక శారీరక వికాసానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సీడీపీవో చంద్రకళ అన్నారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామ శివారులోగల మిరియం చిల్డ్రన్స్ హోమ్‌ను బుధవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడి వారికి అందుతున్న ఆహారం, విద్య, ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. కార్యక్రమంలో డీసీపీయూ లీగల్ ఆఫీసర్స్ వెంకన్న, రమణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పరిమి రజిని, సరోజిని పాల్గొన్నారు.

దోబూచులాట

(5వపేజీ తరువాయి)

నిర్మించినట్లు తేల్చి సర్వే కూడా చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆక్రమణకు గురైనప్పుడు చెరువులో అక్రమ నిర్మాణాలను కూల్చి హద్దులను ఏర్పాటుచేశారు. తిరిగి కొన్ని నెలలుగా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. గతంలో ఆక్రమణలు కూల్చి వేసిన అధికారులు నోటీసులు కూడా ఇచ్చారు. తిరిగి ఆక్రమణలు కొనసాగడం చూస్తుంటే కొందరు తెరవెనుక ఆక్రమణదారులకు అండదండలు కొనసాగించడంవల్లే ఇంకా కూల్చివేతలు చేయకుండా అధికారులు జాప్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆక్రమణలు జరగడంతోపాటు 86 ఎకరాలు ఉన్న చెరువు శిఖం అన్యాక్రాంతమవుతుంటూ గతంలో అధికారులు చెప్పినా, ప్రస్తుతం రెవెన్యూ అధికారులు ముక్కుబడి సర్వేచేసి ఎలాంటి ఆక్రమణలు జరగలేదని రిపోర్టు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

గతంలో ఉన్న చెరువు హద్దులు నడి చెరువులోకి పోవడం ప్రస్తుత అధికారులకు కనిపించడం లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది. అప్పుడు ఆక్రమణలు జరిగినట్లు ఇవే ప్రభుత్వ శాఖల అధికారులు చెప్పడంతోపాటు పోలీస్‌స్టేషన్‌లో ఆక్రమణ దారులపై ఫిర్యాదులు కూడా చేశారు. ఇప్పటికైనా ఆక్రమణ నిర్మాణాలను తొలగించి చెరువు శిఖాలకు హద్దులు ఏర్పాటుచేసి పెన్సింగ్ నిర్మించాల్సిన అవసరం ఉంది.

పట్టించుకోవడం లేదు

వల్లభరావు చెరువులో ఆక్రమణ జరిగింది. ఆక్రమణలను తొలగించాలని రెవెన్యూ శాఖతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. నల్లగొండ రెవెన్యూ అధికారులు పలు అభివృద్ధి పనుల్లో బిజీగా ఉండటంవల్ల రాలేకపోతున్నట్లు చెప్పుతున్నారు. పోలీస్, రెవెన్యూ శాఖ ఉంటేనే ఆక్రమణలు తొలగించగల్గుతాం. వల్లభరావు చెరువు ఆక్రమణలు తొలగించాలని కోరుతూ నేను స్వయంగా నల్లగొండ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి మరో సారి కోరుతాను.
-సతీష్ చంద్ర,
డీఈ నీటిపారుదల శాఖ, నల్లగొండ

ఫైల్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటాం

నల్లగొండలోని వల్లభరావు చెరువులో ఆక్రమణలు జరిగిన విషయంపై గతంలో ఉన్న ఫైల్‌ను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. నీటిపారుదల శాఖ, రెవెన్యూశాఖకు ఆక్రమణలు తొలగించాలని రాసిన లేఖ విషయం తమ దృష్టిలో లేదు. దీనిపై వెంటనే స్పందించి నిర్ణయం తీసుకుంటాం.
కె.పరశురాం,
తహసీల్దార్, నల్లగొండ